


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక :161 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 15 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 161 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 15 FEBRUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*


## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

### వల్లభనేని వంశీ అరెస్ట్ పై తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్

- గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్
- తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్వీట్ చేసిన జగన్
- అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారంటూ ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ పై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. వంశీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి స్థానం లేకుండా పోయిందని విమర్శించారు. తీవ్ర అధికార దుర్వినియో గానికి పాల్పడుతూ, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని జగన్ సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. "మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వ్యవహారంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అ త్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వాళ్లు ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసు పెట్టించారంటూ ఓ దళిత యువకుడు సాక్షాత్తు జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చి అధికార పార్టీ కుట్రను

వివరాలు 2లో..

## స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివాళ్లనైనా ముంచేస్తారు

### అమరావతిలో టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం
### ఎమ్మెల్సీ ఎన్నికలు, టీడీపీ కార్యకర్తల సంక్షేమం తదితర అంశాలపై చర్చ
### నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న టీడీపీ నేతలతో అమరావతిలో సమావేశం అయ్యారు. నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, చింతమనేని ప్రభాకర్, అశోక్ బాబు, కేఎస్ జవహర్ లతో సమావేశం అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, టీడీపీ కార్యకర్తల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వ్యాఖ్యానించారు. ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని చంపి ఇప్పుడు కొత్తదారులు వెదుకుతున్నారని విమర్శించారు. అబద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం అని వివరించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేస్తారని, నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు వాళ్లు అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. దాడులు, విధ్వంసాలు, హత్యలు అటవిక పాలనలోనే జరుగుతాయని స్పష్టం చేశారు. తాము ప్రజాస్వామ్యవాదులం అని, తాము చట్టబద్ధంగానే పరిపాలన సాగిస్తామని అన్నారు.







## ఎడిటర్ వ్యూ

# ఎగుమతులతో భారత్ చరిత్ర

భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు.ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది. భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శు క్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరగుతున్నాయని స్పష్టం చేశారు. విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు. 'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది.ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది.మనదేశం నుంచి పెట్రోలియం, రత్నాలు, వ్యవసాయ రసాయనాలు, చక్కెర భారీగా ఎగుమతి అవుతున్నాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదు సంవత్సరాలుగా ఈ విభాగాలు ప్రపంచ మార్కెట్లలో తమ వాటాను పెంచుకున్నాయి. 2018?2023 మధ్య ఎలక్ట్రికల్ వస్తువులు, న్యూమాటిక్ టైర్లు, ట్యాప్లు, వాల్వ్లు, సెమీకండక్టర్ పరికరాల ఎగుమతులు పుంజుకున్నాయి. 2023లో పెట్రోలియం ఎగుమతులు 84.96 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2018లో 6.45 శాతంగా ఉన్న భారతదేశ మార్కెట్ వాటా గత ఏడాది 12.59 శాతానికి పెరిగింది. 2018లో 16.27 శాతంగా ఉన్న రత్నాల గ్లోబల్ షిప్‌మెంట్‌లలో దేశం వాటా గత ఏడాది 36.53 శాతానికి పెరిగింది. ఇది 1.52 బిలియన్ డాలర్ల ఎగుమతులతో దేశాన్ని అగ్రస్థానానికి చేర్చింది.

# వల్లభనేని వంశీని కస్టడీకి తీసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

వంశీని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించామని... నేరం చేసిన ఎవరైనా తప్పించుకోలేని విధంగా టెక్నాలజీ ఉందని తెలిపారు. కేసు విచారణలో ఫోన్ కాల్స్, సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఏ కారు ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడకు వెళ్లింది? అనేది టెక్నాలజీ ద్వారా క్లియర్ గా తెలిసిపోతుందని అన్నారు. వంశీ కేసుపై టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని తెలిపారు. వల్లభనేని వంశీపై కస్టడీ పిటిషన్ ఫైల్ చేస్తామని... పోలీస్ కస్టడీకి తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ప్రస్తుతం వల్లభనేని వంశీ విజయవాడ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వంశీ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలను పేర్కొన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వంశీ బెదిరించినట్టు తెలిపారు. వంశీకి చట్టాలపై గౌరవం లేదని పేర్కొన్నారు.

# టారిఫ్ ల విషయంలో తగ్గేదు

- మొదటి పేజీ తరువాయి

తక్కువలకు చోటులేదు' అని చెప్పారు. ఈ విషయంలో తగ్గేదేలేదని, మిత్ర దేశమే అయినప్పటికీ భారత్ కు ఈ విషయంలో మినహాయింపు ఇవ్వలేమని అన్నారు. విదేశాల నుంచి తాము చాలా ఎక్కువ పన్నులు ఎదుర్కొంటున్నామని ట్రంప్ వివరించారు. తన మొదటి టర్మ్ లో ఈ విషయంపై ఆయా దేశాలతో సంప్రదింపులు జరిపినా ఎలాంటి రాయితీ పొందలేకపోయామని ట్రంప్ గుర్తుచేశారు. దీంతో పరస్పర పన్నులు విధించాలని నిర్ణయించినట్లు వివరించారు. ఇకపై అమెరికాకు విదేశాల అధిక సుంకాల బాధ తప్పుతుందని చెప్పారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీకి కొన్ని గంటల ముందే ట్రంప్ ఈ రెసిప్రోకల్ టారిఫ్ ల ఫైలుపై సంతకం చేశారు. అమెరికా వస్తువులపై ఏ దేశమైనా ఎంత పన్ను విధిస్తుందో అంతే మొత్తంలో ఆయా దేశాలపై అమెరికా పన్ను విధిస్తుందని స్పష్టం చేశారు. అమెరికా ప్రజలకు సంబంధించినంత వరకు ఇది సరైన చర్యేనని సమర్థించుకున్నారు. యూరప్ దేశాలు, చైనా తమపై అత్యధిక పన్నులు విధిస్తున్నాయని ట్రంప్ చెప్పారు. చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నాయని, దీనిపై అమెరికా ఏమాత్రం సంతృప్తిగా లేదని వివరించారు. తాను అధికారంలోకి రాకముందు చైనాపై అమెరికా ఎలాంటి పన్ను విధించేది కాదని, తన మొదటి టర్మ్ లో చైనాపై పది శాతం పన్ను విధించానని ట్రంప్ గుర్తుచేశారు.

# రాకేష్ చౌదరి మృతిచెందడం నన్ను కలచి వేసింది

- మొదటి పేజీ తరువాయి

మృతి చెందడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిం దని తెలిపారు. "ఏనుగుల దాడిలో మరణించిన కందులవారిపల్లె డిప్యూటీ సర్పంచి రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు ఉండవల్లి నివాసంలో నన్ను కలిశారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉండే రాకేష్ చౌదరి మృతి చెందడం నన్ను కలచివేసింది. రాకేష్ చౌదరి మృతి పార్టీకి తీరనిలోటు. పార్టీ పటిష్టత కోసం ఆయన ఎంతో కృషి చేశారు. రాకేష్ చౌదరి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చాను" అని లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఫొటోలను కూడా పంచుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు... సమన్వయకర్తలను నియమించిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

మార్చి 3వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో కూటమి పార్టీలు ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి.

ఎన్నికలకు ముందు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించారు.

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జనసేన సమన్వయర్తలు వీరే:

రాజమండ్రి – యర్నాగుల శ్రీనివాసరావు
కాకినాడ – తుమ్మల రామస్వామి
అమలాపురం – బండారు శ్రీనివాసరావు
నరసాపురం – చన్నమల్ల చంద్రశేఖర్
ఏలూరు – రెడ్డి అప్పలనాయుడు
మచిలీపట్నం – బండి రామకృష్ణ
విజయవాడ – అమ్మిశెట్టి వాసు
గుంటూరు – నయబ్ కమల్
నరసరావుపేట – వద్రాణం మార్కండేయ బాబు

# రేవంత్ కు విద్యారంగంపై అవగాహన లేదు

**పెన్ పవర్ డెస్క్:** అన్ని రంగాలను నాశనం చేసినట్టే విద్యారంగాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి విద్యారంగంపై కనీస అవగాహన కూడా లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గురుకులాల్లో ప్రవేశం కోసం ఒక్క సీటుకు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడేవారని... రేవంత్ హయాంలో పరిస్థితి తలకిందులయిందని అన్నారు. గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 40 వేల సీట్లకు 80 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో 30కి పైగా ప్రతిభ పాఠశాలలను నెలకొల్పారని... ఆ పాఠశాలల నుంచి ఎంతో మంది ఇంజినీర్లు, డాక్టర్లు వచ్చారని... రేవంత్ హయాంలో ఆ పాఠశాలలను రద్దు చేసే కుట్ర జరుగుతోందని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. మెడికల్ కాలేజీల్లో ఎస్సీ విద్యార్థుల ఫీజులను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని విమర్శించారు. గురుకులంలో చదివిన రజక కులానికి చెందిన నందిని బ్యాడ్మింటన్ లో నేషనల్ గేమ్స్ లో బంగారు పతకాన్ని సాధిస్తే... రేవంత్ ప్రభుత్వం ఆమెకు ఎలాంటి ప్రోత్సాహకం ప్రకటించలేదని దుయ్యబట్టారు. బీసీ విద్యార్థిని అయినందుకే ఆమెను

పట్టించుకోలేదా? అని ప్రశ్నించారు. తక్షణమే నందినికి కోటి రూపాయల నజరానా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఒక గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తే... వీరితో పాటు టీన్యూస్ రిపోర్టర్ పై కూడా కేసులు పెట్టారని విమర్శించారు. ఆ ఇద్దరు విద్యార్థినులను కూడా పీఎస్ లో 2 గంటల సేపు విచారించారని చెప్పారు. చదువుకోవాల్సిన విద్యార్థినులను పీఎస్ లో పెడతారా? అని మండిపడ్డారు.

## ఈ దాడితో లబ్ధి పొందింది ఎవరు..?

- మొదటి పేజీ తరువాయి

అమరవీరులకు సంతాపం తెలియజేస్తున్నారు. తాజాగా, ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దీనిపై స్పందించారు. 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన 40 మంది జవాన్లకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. ఆ జవాన్ల త్యాగాన్ని ఈ దేశం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. "దేశ చరిత్రలో ఇదొక బ్లాక్ డే. ఈ దుర్ఘటన జరిగి ఆరేళ్లు అవుతోంది. ఈ దాడితో ఎక్కువగా లబ్ధి పొందింది ఎవరు? దాడులకు సంబంధించి విచారణలో ఏం తేలింది? భద్రత వైఫల్యం పట్ల ఎవరు బాధ్యత తీసుకున్నారు? కాంగ్రెస్ పార్టీ అడిగిన ఈ ప్రశ్నలకు బీజేపీ నుంచి ఇప్పటికీ సమాధానం లేదు. పుల్వామా దాడిపై శ్వేతపత్రం అడిగితే విడుదల చేసే దమ్ము కేంద్రానికి లేదు" అని షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ తొలిరోజు విచారణ

- మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. నెయ్యి కల్తీ చేయాలని ఎవరైనా మీకు చెప్పారా? అని ప్రశ్నించారు. బోలేబాబా డెయిరీ నుంచి తిరుపతికి తీసుకువచ్చిన నెయ్యి ట్యాంకర్లలో ఎంత శాతం కల్తీ కలిసిందని సిట్ అధికారులు ప్రశ్నించారు. భారీ స్థాయిలో కోరినంత నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం లేకపోయినా... ఎందుకు టీటీడీ ప్రతిపాదనకు సరేనన్నారని ప్రశ్నించారు. ఏఆర్ డెయిరీ రాజశేఖర్ తో ఎప్పటి నుంచి పరిచయం ఉంది? కల్తీ నెయ్యి సరఫరా చేసి ఎంత కమీషన్ పొందారు? మీకు సపోర్ట్ చేసిన రాజకీయ నేత ఎవరు? అని సిట్ అధికారులు ప్రశ్నించారు.

# అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు... కూటమి ప్రభుత్వ నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. ముఖ్యంగా, రాజధాని ప్రాంత ప్రజలతో మమేకమైన వారిని ఎంపిక చేయాలని నిర్ణయించారు.

నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని, సీఎం లేదా సీఎంవో నామినేట్ చేసినవారిని నియమించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. నామినేషన్లతో పాటు నైపుణ్యం, అర్హత, స్థాయి ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈ బ్రాండ్ అంబాసిడర్ల నియామకం ఏడాది కాలానికి వర్తించనుంది. అంతర్జాతీయ నగరంగా అమరావతిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం ఈ కార్యాచరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు.

## అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేశారు

- మొదటి పేజీ తరువాయి

ఈ అంశంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. మరో మంత్రి సవిత మాట్లాడుతూ... టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం, కేసు పెట్టిన వ్యక్తిని బెదిరించడం, కిడ్నాప్ చేయడం వంటి చర్యలు దారుణమని అన్నారు. చంద్రబాబు భార్య భువనేశ్వరిని అసెంబ్లీలో అవమానించారని మండిపడ్డారు. ఆనాటి సీఎం జగన్ అసెంబ్లీలో పైశాచిక ఆనందం పొందారని మండిపడ్డారు. మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని... దీనికి పురాణాలే సాక్ష్యమని చెప్పారు. తల్లిని, చెల్లిని వాడుకుని వదిలేశారని, బాబాయ్ పై గొడ్డలి వేటు వేశారని అన్నారు. అమరావతి మహిళలపై దాడులు చేయించారని మండిపడ్డారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

- మొదటి పేజీ తరువాయి

బట్టబయలు చేశాడు. దాంతో తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటికి వస్తున్నాయని తట్టుకోలేక, దాన్ని కూడా మార్చేసేందుకు చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు. వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి బెదిరించడం కరెక్టేనా? ఈ కేసు సుప్రీంకోర్టు దృష్టిలో ఉంది. సుప్రీం ఆదేశాలతో దిగువ కోర్టు ఈ కేసును విచారిస్తోంది. అలాంటప్పుడు పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటికి వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరికి జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తుండడం అధికార దుర్వినియోగం కాదా?" అంటూ జగన్ ప్రశ్నించారు. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కల్యాణ మంటపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ ను టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి, తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం అని జగన్ పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్ల మంది ప్రజలు చూశారు... మరి చర్యలు ఎవరిపై తీసుకోవాలి?" అని ప్రశ్నించారు.

"చంద్రబాబు గారూ...

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు మా పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేస్తున్నారు... మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటున్నారు... మీరు తగిన మూల్యం చెల్లించక తప్పదు" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## మంత్రి సంధ్యారాణి గన్ మన్ సస్పెన్షన్

- మొదటి పేజీ తరువాయి

ఎస్కార్ట్ వాహనంలో రమణ రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. నిన్న ఉదయం తన రైఫిల్ ను జిల్లా కేంద్రంలో అప్పగించారు. అయితే బుల్లెట్లు ఉన్న మేగజీన్ ను మాత్రం అప్పగించలేదు. విజయనగరం సమీప గ్రామానికి చెందిన రమణ... వ్యక్తిగత పనులపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద గల డాక్యుమెంట్ రైటర్ వద్దకు వెళ్లారు. ఆ సమయంలో తన చేతిలో ఉన్న సంచిని కిందపెట్టి, పనిలో పడిపోయారు. ఆ తర్వాత చూస్తే సంచి కనిపించలేదు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బ్యాగ్ కోసం గాలిస్తున్నారు. సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు బ్యాగ్ ఆచూకీ లభించలేదు.

పెన్ పవర్ ప్రకాశం

# కిరాతకంగా హత్య

**అన్నదమ్ముల మధ్య ఘర్షణే కారణం.**

**మృతదేహాన్ని మూడు భాగాలు చేసి పడేసిన నిందితులు.**

పెన్ పవర్, కంభం ఫిబ్రవరి 14

కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణలో ఓ వ్యక్తి హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం కంభం పట్టణంలోని మేదర వీధిలో శ్యామ్ 34 అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో ఘర్షణ పడ్డారు ఏమి జరిగిందో తెలియదు. మృతదేహాన్ని ముక్కలుగా కోసి కాలువలో పడేసిన వైనం వెలుగు చూసింది .శుక్రవారం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వాస్తవాలను తెలుసుకొన్నారు. జరిగిన విషయంపై ఆరా తీశారు ఎందుకు ఇలా జరిగింది. మృతదేహాన్ని ముక్కలుగా కోయడం ఏమిటని కుటుంబ సభ్యులను ప్రశ్నిస్తున్నారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి సీఐ



మల్లికార్జున ఎస్సై నరసింహారావు దర్యాప్తు చేస్తున్నారు. జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.




# తుప్పుపట్టుతున్న సైకిళ్ల నిలువపై

# జిల్లా అధికారులు ఆరా

**పెన్ పవర్ దినపత్రిక కథనానికి స్పందించిన అధికారులు.**

**పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలంటూ మండల విద్యాశాఖ అధికారికి**

కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 14

తుప్పు పట్టుకున్న నేను బడికి వస్తాను పథకం 218 సైకిళ్ళు అనే పెన్ పవర్ వార్తా కథనానికి స్పందించిన జిల్లా అధికారులు కొమరోలు మండల విద్యాశాఖ అధికారికి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లుగా తాజా సమాచారం. 2014 -2019 మధ్య కాలంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాఠశాలలో చదువుతున్న బాలికల సంక్షేమానికి నేను బడికి వస్తాను అనే పథకాన్ని ప్రవేశపెట్టి బాలికలకు సైకిళ్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు .అందులో భాగంగా కొమరోలు మండలంలోని 10 ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు సైకిల్లు పంపిణీ చేసేందుకు 586 సైకిలను 2017 -19 మధ్యకాలంలో రెండు విడతలుగా కొమరోలు లోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి సరఫరా చేశారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల కొన్ని పాఠశాలలకు సైకిళ్ల పంపిణీ జరగలేదు. దీనితో పాఠశాలలకు పంపిణీ చేయగా 218 సైకిళ్ళు మిగిలిపోయాయి. వాటిని మండల విద్యాశాఖ అధికారి ఆలయంలో నిలువ ఉంచే సౌకర్యం లేకపోవడంతో కొమరోలు లోని ఒక విద్యాసంస్థలోని పురాతన తరగతి గదిలో నిలువ ఉంచి పగడ్బంధిగా తాళాలు వేశారు .అయితే సైకిల్లు నిల్వ ఉంచి దాదాపు ఏడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ వాటి గురించి పట్టించుకోకపోవడంతో అవి తుప్పు పట్టి నిరుపయోగంగా మారే స్థితికి వచ్చాయి. తాలాలు వేసి ఉన్న తరగతి గదిలో నిల్వ ఉంచిన సైకిళ్ల ఫోటోలను పెన్ పవర్ ప్రతినిధి అతి కష్టంగా సేకరించడం జరిగింది. ఆ మేరకు తుప్పు పట్టుకున్న నేను బడికి వస్తాను పథకం 218 సైకిళ్ళు అనే శీర్షికతో శుక్రవారం పెన్ పవర్ దినపత్రికలో పతాక శీర్షికతో వార్తా కథనం వెలువడి సంచలనం కలిగించింది. పెన్ పవర్ దినపత్రికలో వెలువడిన వార్త కథనానికి స్పందించిన జిల్లా అధికారులు శుక్రవారం కొమరోలు మండల విద్యాశాఖ అధికారికి ఫోను చేసి తుప్పు పట్టుకున్న సైకిళ్ల గురించి ఆరా తీసినట్లుగా తెలిసింది. అన్ ఎయిడెడ్ పాఠశాలలకు సైకిళ్లను పంపిణీ చేసే అవకాశం లేకపోవడంతో వాటిని భద్రపరిచామని మండల విద్యాశాఖ అధికారి జిల్లా అధికారికి వివరణ ఇచ్చినట్లుగా తెలిసింది. అయితే కొమరోలు మండలానికి సరఫరా చేసిన మొత్తం సైకిల్లు, పంపిణీ చేసిన వివరాలు, మిగిలిపోయిన సైకిళ్ళు తదితర వివరాల తో పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా అధికారులు ఆదేశించినట్లుగా విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికైనా తరగతి గదిలో నిలువ ఉన్న సైకిల్లను వెలికి తీసి వాటిని రిపేరు చేయించి సద్వినియోగం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




# రేషన్ పై ఉక్కు పాదం...

*సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్.*

*రేషన్ బియ్యం తరలిస్తుండగా కందులాపురం సెంటర్ నందు పట్టుబడ్డ వాహనం.*

*రెవెన్యూ అధికారుల తీరుపై సబ్ కలెక్టర్ ఆగ్రహం.*

*రంగం లోకి దిగిన దళారులు నిరంతరంగా రేషన్ తరలింపు .*

***80 సంచుల రేషన్ బియ్యం స్వాధీనం.***

*రైస్ మిల్లుకు తరలించి వెంటనే పాలిష్ చేయుట వారి ప్రత్యేకత.*

పెన్ పవర్ ,కంభం ఫిబ్రవరి 14 :



రేషన్ బియ్యం అక్రమ రవాణా నిరంతరంగా కొనసాగిస్తున్నారు. పట్టుబడితే దొంగలు లేకుంటే దొరలు. కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్లో రెవెన్యూ అధికారులు పక్కా ప్రణాళికతో రేషన్ లారీ 80 సంచులతో తరలివస్తుండగా మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ బేస్తవారిపేట కంభం తహశీల్దార్ జితేంద్ర వి కిరణ్ కంభం సమీపంలోని కందులాపురం సెంటర్లో గురువారం రాత్రి పట్టుకొనడం జరిగింది. నిరుపేద కుటుంబాల వారికి పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. పట్టుకున్న వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు అప్ప చెప్పడమే కాక రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొనడం జరిగింది. వాటిపై కేసు నమోదు చేశారు. వాహనంలో ఎంత సరుకు ఉన్నది పక్కా ప్రణాళికతో లెక్కలు వేశారు . ప్రతి నెల ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. ఇతర ప్రాంతాలకు చెందిన దళారులు కొంతమంది కలిసి తక్కువ ధరలతో కొనుగోలు చేసి దర్జాగా వ్యాపారాలు చేస్తున్నారు. రేషన్ అక్రమ రవాణా అధికారులకు తెలిసే జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి .పేద ప్రజలకు అండగా ఉండాల్సిన డీలర్లు సైతం అడ్డదారులు తొక్కడం కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు. డీలర్ల షాపు వద్దనే బియ్యం తక్కువ ధరతో కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా కొనుగోలు చేసిన బియ్యం డీలర్ల కనుసనల్లోనే ఉంచి దళారులకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. వీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిసింది . అక్రమ రవాణా పై మార్కాపురం సబ్ కలెక్టర్ స్వయంగా పక్కా సమాచారంతో దాడులు నిర్వహించడంతో అక్రమ రేషన్ వారి బండారం బయటపడింది . బేస్తవారిపేట కేంద్రంగా ఈ వ్యాపారం నడుపుతున్నట్లు వాహనదారుడు బయటపెట్టాడు. రేషన్ బియ్యం వ్యాపారం ఒకవైపు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. మార్కాపురం సబ్ కలెక్టర్ చెప్పేంతవరకు కూడా స్థానిక రెవెన్యూ అధికారులు ఎంత మాత్రం స్పందించకపోవడం విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అక్రమ వ్యాపారం అరికట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.








# భూ సమస్యలకు పరిష్కారం ఎప్పుడో?

**గతంలో పనిచేసిన ఎమ్మార్వోపై రికార్డులను తారుమారు చేశారంటూ ఫిర్యాదులు !**

పెన్ పవర్ తర్లుపాడు ఫిబ్రవరి 14:

తర్లుపాడు మండలంలో బుడ్డ పల్లి ,చెన్నారెడ్డిపల్లి ,మంగలకుంట, తాడివారిపల్లి ఇంకా కొన్ని గ్రామాల్లో భూ సమస్యలు అధికంగా ఉన్నాయి దీంతో భూ సమస్యలున్న రైతులు పరిష్కారం కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న వైనం.సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు, , ప్రస్తుత ప్రభుత్వాలు నిర్వహిస్తూనే ఉన్నాయి. అయితే సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలి ఉన్నాయి. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ నెలలు, తరబడి తిరుగుతున్నా అధికారులు పరిష్కరించనప్పుడు సదస్సుల్లో దరఖాస్తు అందజేస్తే ఏమేరకు పరిష్కారం లభిస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తర్లుపాడు మండలంలో గత ప్రభుత్వ హయాంలో ఎమ్మార్వో గా పనిచేసి రిటైర్ అయిన వ్యక్తిపై పలు రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి భూమికి సంబంధించిన రికార్డులను సైతం తన ఇంటి వద్ద తీసుకువెళ్లి రికార్డులో ఉన్న పేర్లను తారుమారు చేశారని సుమారు 200 నుంచి 300 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని చివరికి పశువుల మేత బీడు, అసైన్మెంట్ భూమి, ఏ డబ్ల్యూ ల్యాండ్ సైతం ఆక్రమణకు గురైందని ఇంత జరుగుతున్న ప్రభుత్వ అధికారులు ఏమి చేస్తున్నారని మండలంలోని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ అధికారికి సహాయ సహకారాలు అందించడంలో అదే ఆఫీసుకు చెందిన ఒక క్రింది స్థాయి ఉద్యోగి ఆఫీసులో కొన్ని ఏళ్ల తరబడి అదే ఆఫీసులో పాగా వేసి, అన్ని తానే ఉండి వ్యవహరిస్తుండటం దానికి తోడుగా వీఆర్వో స్థాయి నుండి పై అధికారుల స్థాయి వరకు ఏ ఫైల్ కథలాలన్న అన్ని ఆ వ్యక్తి అనటం ఏమిటని తర్లుపాడు మండలంలోని ప్రజలు వాపోతున్నారు.

**దాదాపుగా తర్లు పాడు ..:** మండలంలో సమస్యలున్న రైతులు వందల సంఖ్యలో ఉన్నారు. ఈ సమస్యలను పరిష్కారం చూపాలని జిల్లా నుంచి తర్లపాడు మండలంలోని భూ సమస్యలపై ఒక కమిటీ వేయాలని కమిటీ ద్వారా భూ సమస్యలను, పలు రకాల సమస్యలను తీర్చాలని కలెక్టర్ గారికి మండల ప్రజలు విన్నవించుకున్నారు.రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, మితిమీరిన అవినీతి. సమస్య పరిష్కరించాలని కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసినప్పుడే పరిష్కరించి ఉంటే ఇన్ని వేల సంఖ్యలో సమస్య ఉండేవి కావు గత పదేళ్లుగా భూమి విలువ పెరుగుతున్న కొద్దీ సమస్యలు రెట్టింపయ్యాయి. సమస్యలు పెరగడానికి కారణం రెవెన్యూ అధికారుల అవగాహన లోపం కొంత అయితే, విచ్చలవిడి అవినీతి మరో ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. గ్రామస్థాయిలో ఉండే రెవెన్యూ అధికారులే ఎక్కువగా ఈ భూ సమస్యలకు మూలకర్తలుగా చెప్పుకోవచ్చు. విఆర్వోలిచ్చిన నివేదిక ఆధారంగానే మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యమే. గ్రామ, మండల స్థాయిలో ఉన్న రెవెన్యూ అధికారుల్లో చాలామందికి భూసమస్యల పరిష్కారంపై అవగాహన కూడా లేదు. ఏ సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియక దాన్ని మరింత జటిలం చేసే అధికారులు కూడా వున్నారు. ఎవరు ఎక్కువ లంచం ఇస్తే వారికి అనుకూలంగా వ్యవహరించే అధికారులు కూడా ఉండడంతో చాలా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని భూ వివాదాన్ని అధికారులు ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే!.

# దామోదరం సంజీవయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి - రాష్ట్ర మంత్రి డోలా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 14**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. సంజీవయ్య 105వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, పలు సంఘాల నాయకులతో కలిసి ఆయన పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదరికంలో పుట్టినప్పటికీ ఉన్నత చదువులు, ఉన్నత వ్యక్తిత్వంతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వంటి ఎన్నో పదవులను అధిష్టించిన వ్యక్తి సంజీవయ్య అన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఆయన ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నాడు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలు, అంకితభావానికి నిదర్శనం సంజీవయ్య జీవితం అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మేయర్ మాట్లాడుతూ కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్య మంత్రి స్థాయికి చేరుకొన్న సంజీవయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శప్రాయమన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన వితంతు, వృద్ధాప్య పెన్షన్లు, లా-కమిషన్, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లు, అనేక భూ సంస్కరణల వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎంతో సేవ చేసారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, మైనార్టి కార్పోరేషన్ ఈడి ధనలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి. ఏపిఎస్డబ్ల్యూఆర్ఐఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ జయ్, డాక్టర్ గుర్రాల రాజ్ విమల్, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రం, బిళ్ళా చెన్నయ్య, దారా అంజయ్య, యదాల బుజ్జి, కాకుమాను రవి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జె ఈఈ మెన్నో ఇండో హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

### హర్షం వ్యక్తం చెసిన కరస్పాండెంట్ జె వి నారాయణ





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14**

గిద్దలూరు ఇండో హై స్కూలు లో 2022 - 2023 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థి జె.హర్ష నారాయణ, గత నెలలో నిర్వహించిన జె ఈఈ మెయిన్స్ పరీక్షలో లో 97.37 పర్సంటైల్ తో అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా ఇండో హై స్కూలు కరస్పాండెంట్ డా. జె. వి.నారాయణ మాట్లాడుతూ తమ పాఠశాలలో పదవ తరగతి చదివిన హర్ష నారాయణ జె ఈ ఈ మెన్స్ లో2025 లో సాధించిన ఘనతకు హర్షం వ్యక్తచేశారు. అలాగే హర్ష ప్రస్తుతం చదువుతున్న గుంటూరు మాట్రిక్ ఐ ఐ టి అకాడమీ యాజమాన్యాన్ని, హర్ష తల్లిదండ్రులను అభినందించారు. హర్ష రాబోయే జె ఈ ఈ అడ్వాన్స్ పరీక్ష లో మంచి ఫలితాలు సాధించి తను చదివిన స్కూలు, చదువున్న కాలేజీ, చదివిస్తున్న తల్లిదండ్రులకు, గిద్దలూరుకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

# శ్రీ మడియలేశ్వరస్వామి పంచమ వార్షికోత్సవ మహోత్సవానికి 'అన్నా' కు ఆహ్వానం



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14**

మార్కాపురం టౌన్ స్థానిక జవహర్ నగర్ కాలనీ గిద్దలూరు మాజి శాసనసభ్యులు, అన్నా రాంబాబు ను ఆయన స్వగృహంలో శ్రీ పరివార దేవత సమేత శ్రీ మడియలేశ్వర స్వామి పంచమ వార్షికోత్సవ మహోత్సవం ఈ నెల 23వ తేదీన జరుగనుందని ఈ నేపథ్యంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ను ఆలయ ఉత్సవ కమిటీ,గ్రామ పెద్దలు కలిసి ఉత్సవంలో పాల్గొనాలని ఆహ్వానిస్తూ శ్రీ మడియలేశ్వర స్వామి మహోత్సవ ఆహ్వాన పత్రికను అందచేశారు.

# జిల్లా అధ్యక్షులు ప్రమాణ స్వీకారం

### గిద్దలూరు బిజెపి నాయకులు

### అపి సెట్టి ఉదయ్ శంకర్

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14**

భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన అధ్యక్షులు గా ప్రమాణ స్వీకరము చేసిన సెగ్గం శ్రీనివాసులు భాధ్యతలు చేపట్టిన కార్య క్రమం లో గిద్దలూరు బిజెపి అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ పాల్గొని ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ తో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్య క్రమం లో జిల్లా నుండి వివిధ అసెంబ్లీ ల నుండి భాధ్యతలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు మార్చిలో రుణాలు

### - సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 14**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రుణాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ మార్చిలో మంజూరు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వామిని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామితో దళిత నేత నీలం నాగేంద్రరావు ఎస్సీ ఎస్టీల సమస్యలపై చర్చించారు. రాష్ట్రమంతా బీసీలు, ఈబీసీలు రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రభుత్వం ఇంకా అవకాశం కల్పించలేదని నాగేంద్ర ప్రస్తావించారు. అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసుల్లో బాధితులకు రిలీఫ్ సక్రమంగా ఇవ్వటం లేదన్నారు. 2023లో నమోదైన కేసులకు సైతం నేటి వరకు రిలీఫ్ ఇవ్వలేదన్నారు. 90 రోజుల్లో బాధితులకు రిలీఫ్ ఇవ్వాల్సిన కేసుల్లో సైతం సంవత్సరాల తరవున రిలీఫ్ రావటం లేదన్నారు. రెండు కోట్ల రూపాయల నిధులతో కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరుతో స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు జగన్ ప్రభుత్వం 2022 జూలై 05 న జీవో ఇచ్చిందన్నారు. ఎంతోకాలంగా దళితులు కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. 2021 అక్టోబర్ 17న ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంజీవయ్య నివసించిన ఇంటిని స్మారక భవనంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలు విరాళం ప్రకటించారని, కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెడతామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఎస్సీ ఎస్టీ రుణాలు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకునేలా, ఎస్సీ ఎస్టీ యాక్ట్ రిలీఫ్ నిధుల్ని కేంద్ర ప్రభుత్వం చెల్లించేలా ఇప్పటికే మాట్లాడామన్నారు. సంజీవయ్య స్మృతి వనం ఏర్పాటుకు జగన్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ తనుకు ఇవ్వాలని మంత్రి నాగేంద్రను కోరారు. నాగేంద్ర మంత్రికి జీఓ పంపారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని, రాజకీయంగా రాణించి అతి చిన్న వయసులో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రమంత్రిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన సంజీవయ్య సేవలను గుర్తుంచుకునేలా కూటమి ప్రభుత్వం స్మృతి వనం ఏర్పాటు చేస్తుందని మంత్రి స్వామి నాగేంద్రకు తెలిపారు. మంత్రి స్వామిని కలిసిన వారిలో, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, కసుకుర్తి రాజు తదితరులు ఉన్నారు.

# జిల్లా గ్రంధాలయంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరంకు నివాళులు



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి14**

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా దామోదరం సంజీవయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి , గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, టి.కృష్ణవేణి, యం. శివకుమారి, వై.మృధుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట సంఖ్య నమోదు పై అవగాహన

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14**

గిద్దలూరు మండలం క్రిష్టంశెట్టిపల్లి, ఉప్పలపాడు గ్రామాల్లో రైతు విశిష్ట సంఖ్య నమోదు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు అవగహన కల్పించారు . ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు, గిద్దలూరు డి. బాలాజీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం అన్నారు . ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని పేర్కొన్నారు. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఏర్పాటు జరుగుతుందన్నారూ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందని. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందని తెలిపారు. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు .అన్నదాత సుఖీభవ పంటల భీమా పంట రుణాలపై వడ్డీ



రాయితీ.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,.రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ,పంట రుణాలు పెట్టుబడి సాయం తదితర పథకాలునేరుగా పొందే వీరు కలుగుతుందని వివరించారు. మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నమోదు విధానం రైతులు వారి ఆధార్ నెంబర్ ఆధార్ అనుసంధారిక ఫోన్ అందుబాటులో భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ ఉద్యాన , పట్టుపరిశ్రమ సహాయకులు ఫాతిమా, సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

# ముస్లిం ఉద్యోగులకు ప్రత్యేక వెసులుబాటు

### ముఖ్యమంత్రి కి రసూల్ కృతజ్ఞతలు

**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 13**

రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ ప్రభుత్వ ఉద్యోగస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది వారికి ఉద్యోగ విధుల నుండి గంట ముందుగా వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చింది ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, ఈ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష చేపట్టడంతో పాటు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని చెప్పారు త్వరలోనే రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వం ఈ మేరకు వెసులుబాటు కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు ఇందువల్ల ముస్లిం ఉద్యోగస్తులు తమ దీక్షలు కొనసాగించేందుకు వీలుగా ఉంటుందన్నారు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రసూల్ మహమ్మద్ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.



# గుండ్లకమ్మ ప్రాజెక్ట్ తో పాటు ముంపు వాసులనూ వైసీపీ ప్రభుత్వం ముంచేసింది

### గుండ్లకమ్మ నిర్వాసితులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది - ముంపు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

### రూ.20 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం పూర్తి -విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 14**

ఒక్కసారి అవకాశం అంటే... నమ్మి ఐదేళ్లు అధికారమిచ్చిన ప్రజలకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నరకం చూపెట్టారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలంలో గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ముంపుకు గురైన యర్రబాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఏడు ముంపు గ్రామాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుండ్లకమ్మ ముంపు గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పాఠశాలలు, దేవాలయాల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. ముంపు గ్రామాలను ఆదుకుంటుందని అభయమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఐదేళ్లు అధికారం అనుభవించినా.. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వాసితుల మీద జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం కనీస కనికరం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తట్ట మట్టి పని కూడా చేయలేదని దుయ్యబట్టారు. ప్రాజెక్ట్ తో పాటు నిర్వాసితులను కూడా జగన్ రెడ్డి నట్టేట ముంచి గాలికొదిలేశాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన తప్పులు.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాపాలుగా మారాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయానని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. గుండ్లకమ్మ నిర్వాసితుల సమస్యలు ఎప్పుడో పరిష్కారం అవ్వాల్సి ఉన్నా వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో పనులు ఆలస్యమయ్యి ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వెల్లడించారు. గుండ్లకమ్మ నిర్వాసితులకు న్యాయం చేసి, వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా గొట్టిపాటి స్పష్టం చేశారు. అనంతరం యర్రబాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కాలనీ వాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను గొట్టిపాటి ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పిట్టకాయగుల్లలో ఇంకుడు గుంతల నిర్మాణం





**బేస్తవారిపేట, పెన్ పవర్ ఫిబ్రవరి 14:**

బేస్తవారిపేట మండలంలోని పిట్టకాయగుల్లలో గ్రామంలో శుక్రవారం ప్రభుత్వము రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛ ఆంధ్ర ,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బేస్తవారిపేట మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో 1027 ఇంకుడు మతల నిర్మాణం చేపట్టనున్నట్లు ఏపీవో గురుకుమార్ తెలిపారు. గ్రామాల్లో నీరు నిల్వ లేకుండా ఉంటే దోమలు ఉధృతి ఉండే అవకాశం లేనందున ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ఆయన సూచించారు. మురుగునీరు చేరే ప్రాంతలను గుర్తించి ఆ ప్రాంతంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయనున్నట్లు అలాగే సీజన్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మరియు భూగర్భ జలాలు ఇంకెందుకు ఈ ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని గురువర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, పిట్టకాయగుల్ల ఫీల్డ్ అసిస్టెంట్ పోతిరెడ్డి, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యను కూటమి ప్రభుత్వం నిర్మూలిస్తుంది

### టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరిఎరిక్షన్ బాబు




**ఆర్ సిఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి14**

గత ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెట్టి అవిగో కంపెనీలు వస్తున్నాయి ఇవిగో ఉద్యోగాలు ఇస్తున్నామంటు నిరుద్యోగులను మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తుందని టిడిపి నియోజకవర్గఇన్ చార్జీ గూడూరిఎరిక్షన్ బాబు అన్నారు. శుక్రవారం స్దానిక బాబుజగ్జీవన్ రాం అంబేద్కర్ ఆడిటోరియాంలో ఆయన ఆద్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య యువతను వెంటాడుతుందని,గత పాలకుల శాపాలు నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం చూపలేకపోయాయని అన్నారు.చదువుకున్న చదువుకు ఉద్యోగాలురాక ఎటువంటి ప్రత్యామ్నాయ మార్గాలు లేక అనేకమంది కూలిపనులకు వెళ్ళడం బాధకరమని,ఇక నిరుద్యోగులకు ఆ బాధలు తీరనున్నాయని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని యువతకోసం ప్రత్యేక ప్రణాళిక రూపోందిస్తున్నారని,నిరుధ్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎన్ని జాబ్ మేళాలు ఏర్పాటు చేసేందుకు సిద్దంగా ఉన్నానని తెలిపారు.యర్రగొండపాలెంలో జరుగుతున్న ఈ జాబ్ మేళాలో దాదాపు 21 కంపెనిలు ముందుకు వచ్చాయని,ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,ఆ ఉద్యోగాలలో స్కిల్ డెవలప్ మెంట్ చేసుకుంటే పదోన్నతితొ ఉన్నతరంగంలోకి రావచ్చన్నారు.ఈ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్దులకు వివిధ కంపెనిల ప్రతినిధుల ద్వారా ఆఫర్ లెటర్లను అందజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ నైపుణ్యాభివృద్ధి సంస్ద అధికారులు,పలుశాఖల అధికారులు.కూటమి నాయకులు పాల్గోన్నారు.



## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపల్ పి. చాముండేశ్వరి



**పెన్ పవర్, కంభం ఫిబ్రవరి 14:**

5 వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి ఆయా తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కంభం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి. చాముండేశ్వరి తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించి విద్యార్థులు 4వ తరగతి పాస్ అయి ఉండాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థులైతే 1 -9-2012.నుండి31-8-2014 తేదీల మధ్య జన్మించి ఉండాలన్నారు. ఇంటర్మీడియట్ కు సంబంధించిన విద్యార్థులు 20 24-25వ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఫస్ట్ టైం పాస్ అయి ఉండాలని తెలిపారు. విద్యార్థులు సీటు కొరకు తమ జిల్లాల్లోనే దరఖాస్తు చేసుకోవాలని తల్లిదండ్రులకు సంవత్సర ఆదాయం 1 లక్ష పైగా ఉండకూడదన్నారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు 5వ తరగతి వారికి ఏప్రిల్ నెల 6వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు రాత పరీక్ష ఉంటుందన్నారు .ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు ఫోటో రేషన్ కార్డు కుల దృవీకరణ పత్రం దగ్గర్లో నెట్ సెంటర్ లో వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్7815805491. సంప్రదించాలని కోరారు తమ కళాశాల వద్దకు వచ్చినా పూర్తి వివరాలు తెలియ పరచగలమన్నారు.

## బెల్లం రమాదేవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేపి

### అదైర్య పడొద్దు అండగా ఉంటామని

### కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పిన కేపీ



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గిద్దలూరు మున్సిపాలిటీ 11వ వార్డు వైసీపీ నాయకురాలు, నియోజకవర్గ అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు బెల్లం రమాదేవి కుటుంబసభ్యులను శుక్రవారం వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి పరామర్శించారు. బెల్లం రమాదేవి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు.సోదరి రమాదేవి మృతి బాధకరమని,ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని వారి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటానని , అదైర్య పడొద్దని వారికి నాగార్జున రెడ్డి దైర్యం చెప్పారు

## బంగారు బాల్యంపై సమీక్షా సమావేశం

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 14**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బంగారు బాల్యం, మిషన్ శక్తి సంబందించిన టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం శుక్రవారం ఎంపీడీవో హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. బడి ఈడు పిల్లలందరూ బడుల్లో ఉండాలని, బాల కార్మికులుగా కొనసాగారాదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను డి ఎల్ డి ఓ శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా నివారణకు తీసుకున్న చర్యలు, ఆధార్ కార్డు నమోదు, బర్త్ సర్టిఫికెట్స్, 0-18 సంవత్సరాల వనరబుల్ పిల్లల సర్వే పై సమావేశంలో సమీక్షించారు. జడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ వారిలో అక్షరాస్యత, ఆరోగ్యం, ఆర్థిక, సామాజిక సామర్థ్యాల పెంపుపై విస్తృత అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేయడంలో ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డి ఎంవి రామ్మోహన్ రెడ్డి, మండల విద్యాధికారులు సుబ్బారావు, నారాయణ రెడ్డి, సీడీపీవో సరోజిని, డిఆర్డిఎ వెలుగు ఎపిఎంఎం అశోక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె నాగలక్ష్మి, పారాలీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎం రమేష్ బాబు, పోలీస్ పి వెంకట సుబ్బయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ పార్వతి, సుమతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ**



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 13**

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ చెప్పారు శుక్రవారం నాడు మండలంలోని మాదాలవారిపాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఆయన రైతులతో సమావేశం జరిపారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన వివరించారు రైతుకు ప్రత్యేక సంఖ్యను ఇవ్వడం ద్వారా ప్రభుత్వము నుండి పొందే సాయం సులభతరంగా అందుకునేందుకు వీలు కలుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా బిజెపి అధ్యక్ష ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న బెల్లంకొండ విజయలక్ష్మి



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 13**

జిల్లా బిజెపి అధ్యక్ష పదవి ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు మార్కాపురం పట్టణంలో శుక్రవారం నాడు జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా సగం శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంకొండ విజయలక్ష్మి కేంద్ర సహాయ మంత్రితో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు అలాగే జిల్లాలో బిజెపి పార్టీ మరింత అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి మంత్రితో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 17వ వార్షిక కళ్యాణ మహోత్సవం





కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 14

ఒంగోలు కర్నూల్ రోడ్ లోని శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థాన 17వ వార్షిక కళ్యాణ మహోత్సవం ప్రధాన అర్చకులు ఇంకొల్లు మధుసూదనా చార్య పర్యవేక్షణలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఉత్సవ విగ్రహాలను పుష్పాలతో అలంకరించి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ శాశ్వత ధర్మకర్తలు పేలప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా), పేలప్రోలు బ్రహ్మానందం దంపతులు వారి కుటుంబ సభ్యులు కళ్యాణ ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అర్చకుల మంత్రోచ్ఛారణ మంగళ వాయిద్యాల నడుమ సాగిన స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఈ కళ్యాణ ఘట్టంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు రుత్వికులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు నల్లపాటి కుమారస్వామి, ఏల్చూరి ప్రదీప్ శాస్త్రి, పాలెపు వెంకటేశ్వర శర్మ, నూతలపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పాపినేనిపల్లి, బొల్లుపల్లి గ్రామాలలో మొక్క జొన్న పరిశీలన







**అర్ధవీడు, పెన్ పవర్ , ఫిబ్రవరి 15**

మండలంలోని పాపినేనిపల్లి , బొల్లుపల్లి గ్రామాలలోని పొలాలలో మొక్క జొన్న పంటను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ పరిశీరిచారు. రాండమ్ నెంబర్స్ ఇద్దరు రైతుల పొలాలు పంటకోత ప్రయోగాలు ( దిగుబడి అంచనా ప్రమోగాలు ) వేయడం జరిగింది. పాపినేనిపల్లి గ్రామంలోని రైతు మీనిగ శేఖర్ పొలంలో 5మీ 5మీ ప్లాట నందు పంటను కోసి తూకం వేయగా ఎకరానికి 1.5 టన్స్ దిగుబడి వచ్చింది . అలాగే బొల్లుపల్లి గ్రామం నందు ప్రయోగం చేయగా వల్లపురెడ్డి కాశమ్మ భర్త శ్రీనివాసులు పొలం నందు 2.5 ఉన్న దిగుబడి వచ్చింది . పైన తెలిపిన ఇద్దరు రైతులు కావేరి 803 రకం సాగు



చేశారు. పాపినేనిపల్లి గ్రామంలోని రైతులతో మండల వ్యవసాయాధి కారి ప్రస్తుతం మొక్కజొన్న దిగుబడులు ఏవిధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ కంపిని మరియు రకాలను బట్టి దిగుబడులు 1.5 నుండి 3 టన్స్ వరగు వస్తున్నాయని. అదే విధంగా తక్కువ దిగుబడులు వచ్చే రకాలకు (47-50,000 వేలు), ఎక్కువ దిగుబడి (35-40,000 వేలు) వరగు రేట్లు ఉన్నామని రైతులు తెలియజేశారు. కొన్ని పొలాలు క్రాసింగ్ ( పాలినేషన్) జరిగే సమయంలో వర్షాలు వల్ల దిగుబడులపై ప్రభావం చూపించాయని రైతులు తెలియ జేశారు.

# రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక ఉద్దండుడు దామోదరం సంజీవయ్య - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 14**

రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక ఉద్దండుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య చదువులోనే గాకుండా సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీ లో స్థాపించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రంలో గాజులదిన్నె, వరదరాజులు, పులిచింతల, వంశధార ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, వాటి నిర్మాణానికి దోహద పడ్డారని తెలిపారు. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఈఎస్ డి.బాలయ్య, డీపీఓ ఏఓ రామ్మోహన్, ఆర్ఐలు రమణా రెడ్డి, సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ**



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 13**

జిల్లాలో జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని అధికారులు పారదర్శకంగా, చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఆదేశించారు శుక్రవారం నాడు మండలంలోని నంది పాలెం గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ భూముల రీ సర్వే లో ఎటువంటి అవకతవలకు తావు లేకుండా సమర్థవంతంగా జరపాలన్నారు అలాగే ఆయన అక్కడ జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆ గ్రామంలోని రైతులను మాట్లాడి భూ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకం

**-మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 14**



అక్రమ అరెస్టులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలా వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్లో మంత్రి బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. అనంతరం మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకుడు వల్లభనేని వంశీ విషయంలో చట్టం తన పని తాను చేసుకుని పోయిందని తెలిపారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చేసినట్లు తమ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం లేదని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విలువలకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై గత ప్రభుత్వం నాడు వ్యవహరించినట్లు తాము ప్రవర్తిస్తే సగం మంది వైసీపీ నాయకులు జైళ్లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉండేవారని చెప్పారు. పోలీసుల విచారణలో దోషులు అని తేలితేనే వారిని అరెస్టు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హామీలు ఇచ్చిన మేరకు ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఏడాది పాటు అమ్మ ఒడిని అమలు చేయలేదన్న విషయాన్ని మంత్రి డోలా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరాక ముందే పథకాల అమలుపై దుష్ప్రచారం చేయండి తగదని హితవు పలికారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా నాయకుల పరిస్థితి మారలేదని అన్నారు. రేపు కందుకూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి బాలవీరాంజనేయస్వామి తెలిపారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కార్యాలయానికి ప్రతి ఒక్కరూ సమయానికి హాజరు కావాలి**

**విధులకు డుమ్మా కొట్టి కార్యాలయాలకు రాకుండా ఉంటే వారిపై కఠిన చర్యలు**

**- తహసిల్దార్ మరియు డిప్యూటీ తహసిల్దార్ సమయానికి హాజరు కాకపోవడంపై మండిపడ్డ సబ్ కలెక్టర్**







**పెద్ద దోర్నాల పెన్ పవర్,ఫిబ్రవరి 14**

మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో హాజరైన వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా కార్యాలయంలో తహసిల్దార్ కిన్నెర శాంతి డిప్యూటీ తహసిల్దార్ సాలమ్మలు గైర్హాజరైనట్లుగా గుర్తించడం జరిగింది. కార్యాలయములో ప్రజల నుండి వచ్చిన వినతుల గురించి ఎంతమంది వస్తున్నారు అనే విషయాలపై ఆరా తీసివారికి చేసిన సేవలగురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా వివిధ పనుల పై వచ్చినటువంటి ప్రజల నుండి వారి యొక్క అభిప్రాయాలు తీసుకోవడం వారికి అక్కడ అందేటువంటి సేవలు గురించి వారి నుండి విషయాలు తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు పనిచేసేటువంటి సిబ్బంది సక్రమంగా విధులకు వేలకు హాజరై ప్రజలకు సరైన సేవలు అందించాలని అలా అందించని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేదిలేదని ఇదేవిధంగా కొనసాగితే కాలమే మీయొక్క భవిష్యత్తు నిర్ణయిస్తుందని ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు.

# కనిగిరి ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా ను జయప్రదం చేయండి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే వీరారెడ్డి





**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి14**

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, పీసీ పల్లి పల్లి మండలాలన్నీ వెలుగొండ ప్రాజెక్ట్ పరిధిలోకి చేర్చాలని కోరుతూ ఈనెల 17న కనిగిరి , మార్కాపురం ఆర్టీఓ కార్యాలయాల వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గుజ్జులు ఎలమందారెడ్డి భవన్ లో ధర్నాకు సంబంధించిన కరపత్రికను వీరారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించుట కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో గుజ్జుల ఎల్లమందరెడ్డి, పూల సుబ్బయ్య, స్థానికొమ్ము కాశిరెడ్డి , కోటపాటి గురుస్వామి రెడ్డి, రావులపల్లి చెంచయ్య తో పాటు అనేకమంది కమ్యూనిస్టులు,మేధావులు, చట్టసభలతో పాటు ప్రజా ఉద్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పూల సుబ్బయ్య వెలుగొండ' ప్రాజెక్టును సాధించడం జరిగిందన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వెంటనే బడ్జెట్ లో నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తిచేయాలని వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పామూరు మండలం లోని మోపాడు రిజర్వాయర్ ను, పి.సి. పల్లి మండలంలోని పాలేటి పల్లి రిజర్వాయర్ ను, వెలిగండ్ల మండలం పందువ నాగులవరం దగ్గర ఉన్న గండి రిజర్వాయర్ ను, కనిగిరి మండలంలోని నెలటూరు గొల్లపల్లి రిజర్వాయర్ ను పునుగోడు రిజర్వాయర్ ను వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకొచ్చి తద్వారా ఈ ప్రాంతా నికి తాగునీరు సాగునీరు వసతి కల్పించేలా తగిన శ్రద్ధ వహించాలని కోరుతూ ఈనెల 17వ కనిగిరి ఆర్డీవో ఆఫీసు వద్ద జరుగుతున్న ధర్నాలో రైతులు, మేధావులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, ఇర్రి వెంకటరెడ్డి, ఆకులు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ సచివాలయాన్ని సందర్శించిన కమిషనర్





**ఒంగోలు కార్పొరేషన్. పెన్ పవర్. ఫిబ్రవరి 14**

ఒంగోలు నగరంలోని మంగమూరు డొంకుల గల గాంధీనగర్ సచివాలయం, శివ ప్రసాద్ కాలనీ సచివాలయాన్ని ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు కాకపోవటంతో గమనించి వారికి షోకాస్ నోటీస్ జారీ చేయవలసినదిగా క్రింద సాయి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాలను తనిఖీ చేయడం జరిగిందని సిబ్బంది హాజరు తక్కువగా ఉందని వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జి ఎస్ డబ్ల్యూ ఎస్ యాక్టివిటీస్కు సంబంధించి ఎవరి పురోగతితక్కువగా ఉందో వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది రిజిస్టర్ సరిగా నిర్వహించకపోవడం గమనించి పలుసూచన చేశారు.

## రాజుపాలెంలో నీటి సమస్యను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 13**

పొదిలి మండలంలోని రాజుపాలెం గ్రామంలో శుక్రవారం నాడు నీటి సమస్య ను మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు ఆ గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ ఇటీవల మార్కాపురంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నిర్వహించిన ప్రజా దర్బారులో ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు అందుకు స్పందించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెంటనే ఆ గ్రామంలోని నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు అందులో భాగంగా శుక్రవారం నాడు మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఆ గ్రామాన్ని సందర్శించి నీటి సమస్యను పరిశీలించారు వెంటనే గ్రామానికి నెలకొని ఉన్న నీటి సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ శ్రీనివాసులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు ముళ్ళ కుద్దూస్ తో పాటు పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.

# బంగారు బాల్యం పై అవగాహన

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14**



గిద్దలూరు పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో బంగారు బాల్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పిల్లల శ్రేయస్సును పెంచే కార్యక్రమం అని, ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ తమీమ్ అన్సారియ నేతృత్వంలోని బంగారు బాల్యం చొరవ, పిల్లల సాధికారత , వారి హక్కులను కాపాడటానికి అంకితమైన ఒక సాహసోపేతమైన , పరివర్తనాత్మక లక్ష్యం అని, ఈ చొరవ పిల్లల హక్కులను కాపాడటానికి సమిష్టి ప్రయత్నంలో సమాజాలు, పాఠశాలలు, స్థానిక పాలనా వ్యవస్థలు , అధికారులను ఏకం చేస్తూ పిల్లలకు సురక్షితమైన, సహాయక వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. అభివృద్ధి , రక్షణ సంస్థలతో బలమైన సహకారం ద్వారా, అన్ని రంగాలలో పిల్లల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు, ఈ కార్యక్రమం ద్వారా పిల్లలను చుట్టుముట్టే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు సూచిస్తారని, బాల్య వివాహాలను నిరోధించడం, బాలల అక్రమ రవాణాను నిరోధించడం, బాల కార్మికులను తగ్గించడం, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం, పిల్లల ఆరోగ్యం, పోషకాహారంపై దృష్టి పెంచడం, బాలికలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య రక్షణ అక్షరాస్యత పెంపు బంగారు బాల్యం ముఖ్య లక్ష్యాలని ఎర్కొన్నారు అనంతరం హెడ్మాస్టర్ నాగభూషణరెడ్డి మాట్లాడుతూ పిల్లలను చుట్టుముట్టే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు సూచిస్తారని, ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిని అభినందించిన పెద్దదోర్నాల మండల నాయకులు



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 14**

ఒంగోలులో జరిగిన జిల్లా పార్టీ నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సెగ్గం శ్రీనివాసులు ను పెద్దదోర్నాల మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు సురవరం గండివీరా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేంద్ర మంత్రి ఉక్కు గనులు , భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ను కలిసి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల నాగేశ్వరరావు, మైనారిటీ మోర్చా స్టేట్ కౌన్సిల్ మెంబర్ సయ్యద్ ఖాసింపీర,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అంబటి అల్లూరి రెడ్డి,మండల ఉపాధ్యక్షులు రామలక్ష్మీరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## బంగారు బాల్యం పై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం



**పెన్ పవర్ , పామూరు, ఫిబ్రవరి14.**

బంగారు బాల్యం పై ఎంపీడీవో బి సురేష్ అధ్యక్షతన శుక్రవారం మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రతినెల రెండవ శుక్రవారం బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థలు మండల స్థాయి సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో బాల కార్మిక వ్యవస్థ పై, బాల్య వివాహాలు పై , బాలల అక్రమ రవాణా పై , విద్యార్థులు డ్రాప్ అవుట్స్ లను గుర్తించే వారిని పాఠశాలలో చేర్పించడం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం, వెట్టి చాకిరి నిర్మూలన,%ళి% నుండి 6 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆధార్ అప్డేట్ నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి తీర్మానించడం జరిగింది. ఈ సమావేశం లో తహసిల్దార్ కేవీ రామారావు , ఎంఈఓ డివి సుబ్బారావు ఎంఈఓ 1, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు ఎం వి ఎస్ శివ పార్వతి, గోళ్ళ. పద్మజ , ఏపీఎం జి విద్యాసాగర్ , కానిస్టేబుల్స్ శ్రీనివాసులు , స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ హాజరైనారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి

**- మీటర్ రీడర్స్ నాయకులు జిల్లా కార్యదర్శి సిద్దయ్య - 20న విజయవాడలో విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభ**



**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 14**

విద్యుత్ డిపార్ట్మెంట్లో గత 15 సంవత్సరాల నుంచి నెల నెల రీడింగ్ తీస్తూ విద్యుత్ డిపార్ట్మెంట్లో సేవలందిస్తున్నా మీటర్ రీడర్స్ ఈరోజు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని విద్యుత్ మీటర్ రీడర్స్ ను ప్రభుత్వం ఆదుకోవాలని మీటర్ రీడర్స్ నాయకులు జిల్లా కార్యదర్శి సిద్దయ్య విజ్ఞప్తి చేశారు. ఒంగోలులో మల్లయ్య లింగయ్య భవనం లో శుక్రవారం మీటర్ రీడర్స్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ ఏఐటియుసి నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. సిద్దయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చిన తరుణంలో విద్యుత్ ఉద్యోగుల ఉపాధి దెబ్బతేనే పరిస్తితి వచ్చిందని, ఈ మహాసభ ద్వారా రాబోయే రోజుల్లో ఉద్యోగ భద్రత కోసం భవిషత్ ప్రణాళిక చర్చించడం జరుగూతుందని అన్నారు. సమస్యల పరిష్కారం ప్రణాళిక రూపొందించేందుకు సన్నాహాలు చేసునేందుకు మహాసభలు వేదిక ఔతున్నాయని మహా సభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ.మాలాద్రి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. పిచ్చయ్య, ఒంగోలు డివిజన్ కార్యదర్శి బి. సిద్దయ్య, రీడర్స్ మల్లికార్జున దత్తు, మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు కోర్టు పరిధిని కర్నూల్ హైకోర్టులో కలపాలని నాయవాదులు నిరసన

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14**

రాష్ట్ర విభజన తరువాత మొదట కర్నూలు లో హై కోర్టు ఏర్పాటు చేయాలని అనుకున్న అప్పటి ప్రభుత్వం ఆ తరువాత అమరావతిలో హై కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని.అయితే రాయలసీమ నుండి అమరావతి లోని హై కోర్టు కు కక్షిదారులు , న్యాయవాదులు చేరుకోవాలంటే అనేక అవస్థలు పడుతున్నారని గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు . రాష్ట్ర ప్రజలు, న్యాయవాదుల అనేక పోరాటాల ఫలితంగా కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సహకరించిందని, అయితే ఈ మధ్య కాలంలో కొందరు ప్రకాశం జిల్లాను అమరావతి హైకోర్టు లో ఉంచాలని కోరుతుండటంతో పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారని, గతంలో కూడా గిద్దలూరు కర్నూలు జిల్లాలోని ప్రాంతమని, కావున ప్రస్తుతం గిద్దలూరు నియోజకవర్గం ను కర్నూలు బెంచ్ లో కలపాలని గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేస్తూ శుక్రవారం విధులను భాహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలుగుళ్ల శేషశయనా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఉస్మాన్ షరీఫ్, ట్రెజరర్ ముత్తుముళ్ల రంగారెడ్డి, సీనియర్ న్యాయవాదులు వల్లెల వెంకట రామిరెడ్డి, పిడతల రాజశేఖర్ రెడ్డి, తురగా అంజనీకుమార్, మొఘల్ హాజేరాంబి, కె.హిమశేఖర్ రెడ్డి, కె. రవి ప్రకాష్ బాబు,దాసరి సంగీతరావు, కటారు పోలిరెడ్డి, తిరుమల ప్రసాద్, గిరి, పోలయ్య, సిద్దయ్య, రైడర్ బాబు, అహల్య, ఫాజిల్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.




# 15 న 343 ఇంకుడు గుంతలకు గ్రౌండింగ్

### ఒక ఇంకుడు గుంత వద్ద నమూనా కార్యక్రమం నిర్వహణ.

### ప్రజా ప్రతినిధులు ,అధికారులు, గ్రామ సంఘ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలి.

### కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 14**



కొమరోలు మండలానికి మంజూరైన ఇంకుడు గుంతలకు ఈనెల 15వ తేదీ శనివారం గ్రౌండింగ్ చేయనున్నట్లుగా కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా కొమరోలు మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయుటకు కొమరోలు మండలానికి 343 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. సదరు ఇంకుడు గుంతలకు ఈనెల 15వ తేదీన గ్రౌండింగ్ కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా పంచాయతీరాజ్ కమిషనర్ , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించి ఉన్నారని ఆయన తెలిపారు. వారి ఆదేశాల ప్రకారం కొమరోలు మండలంలోని 14 గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేయనున్న ఇంకుడు గుంతలకు గ్రౌండింగ్ చేయవలసి ఉన్నదని అన్నారు. అందులో భాగంగా ఒక ఇంకుడు గుంతను డెమోగా తీసుకొని గ్రౌండ్ చేసే కార్యక్రమం చేపట్టి లబ్ధిదారులకు, ప్రజలకు ఇంకుడు గుంతల యొక్క ప్రాధాన్యత, విధివిధానాలు ,వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించనున్నట్లుగా ఆయన చెప్పారు. ప్రతి వర్షపు చుక్కను ఒడిసి పట్టుకున ఇంకుడు గుంతల ద్వారా నిల్వ ఉంచగలిగితే భవిష్యత్తులో భూగర్భ జలాల మట్టం పెరిగి ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. కావున ఇంకుడు గుంత డెమో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయా గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు ,అధికారులు, గ్రామ సంఘ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో మస్తాన్వలి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## నేడే స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛదివాస్

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 14**

స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ – కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ గా వెళ్లి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందని ఈ కార్యక్రమము గిద్దలూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ పాముల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనదని కార్యక్రమం లో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్యఅతిథి గా



పాల్గొననున్నారని కార్యక్రమమునకు వైస్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, నగర పంచాయతీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది హాజరు కావయు నాని నగరపంచాయతీ కమీషనర్ వెంకట దాస్ కోరారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయండి





- సజావుగా జరిగేలా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి
- ఆర్భాటాలు, భారీ జన సమీకరణలు లేకుండా సీఎం సభ
- రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు
- ముఖ్యమంత్రి కృషితోనే జిల్లాలో భారీ ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**కందుకూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 14**

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, సబ్ కలెక్టర్ శ్రీ పూజ తో కలిసి అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఈనెల మూడవ శనివారం కందుకూరులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని, జిల్లాలో రామాయపట్నం పోర్టు, దగదర్తి విమానాశ్రయం, బిపిసిఎల్ రిఫైనరీ, ఇండోసోల్ సోలార్ ప్యానల్, ఫిషింగ్ హార్బర్ వంటి భారీ పరిశ్రమలు, ప్రాజెక్టులు జిల్లాలో ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. రాబోయే రెండు మూడేళ్లలో జిల్లాకు కందుకూరు పట్టణం గేట్ వే గా మారునుందని చెప్పారు. ఈ మెగా ప్రాజెక్టుల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు కావలి, కందుకూరు పట్టణాల రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయని చెప్పారు. జల్ జీవన్ మెషిన్ పథకానికి కూడా 8400 కోట్లు జిల్లాకు మంజూరయ్యాయని, త్వరలోనే పథకానికి జలధారా అని పేరు పెట్టి పెద్ద ఎత్తున తాగునీటి పథకాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 300 కోట్లతో రహదారులపై గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఈ ప్రాజెక్టుల వివరాలను కూడా ముఖ్యమంత్రికి అందించేందుకు జిల్లా యంత్రాంగం నివేదికలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామసభ తరహాలోనే ముఖ్యమంత్రి సభవేదికను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల విభాగాధిపతులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో పూర్తి బాధ్యతతో ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. తొలుత కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రదేశం వద్ద ముఖ్యమంత్రి సభా వేదిక ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యే నాగేశ్వరరావు, అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిజిపి స్పెషల్ కలెక్టర్ శీనా నాయక్, జిల్లా స్థాయి అధికారులు, టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, చల్లా శ్రీనివాసరావు, సోమినేని రవీంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ విద్యపై అవగాహన కార్యక్రమం



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 14**

సీడీపీఓ శర్మిష్ట అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోషణ బీ పదాయ్ భీ ట్రైనింగ్ కార్యక్రమం లో భాగంగా 2వ రోజు న పోషణ అవశ్యకత గురించి, ప్రీ స్కూల్స్ విద్య గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ పోషకాహారం గురించి, పిల్లల్లో బాల్య దశ వికాశములను గురించి అంగన్వాడీ టీచర్లకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమం పిల్లలకు కోసము లోపాపోషణ నిర్వహణ కోసం పాటించావలసిన కార్యాచరణ తెలియజేసారు. తదుపరి 1000 రోజుల సంరక్షణ, పోషకాహర లోపము వలన కలిగే తక్కువ బరువు, అతి తక్కువ బరువు )వలన కలిగే సమస్యలను గురించి తెలియజేసారు. గ్రోత్ మానిటరింగ్ యొక్క ఆవశ్యకత గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమైన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్





**నెల్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 14**


ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పట్టణంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొంటూ, అందులో భాగంగా కందుకూరు రూరల్ పరిధిలోని దూబగుంట గ్రామంలో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ను ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రత్యేక కధనం.

మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ అనగా, పునర్వినియోగపరచలేని వ్యర్థాలను వేరు చేసి, పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రత్యేక కేంద్రం. రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడానికి "రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో, పౌరులు తమ పాత దుస్తులు, పాదరక్షలు, పుస్తకాలు, పత్రికలు, ఆటబొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు, ఈ-వేస్ట్ వంటి వస్తువులను ఆర్ ఆర్ ఆర్ కేంద్రాలకు అందించవచ్చు. ఈ వస్తువులను పునర్వినియోగం లేదా రీసైక్లింగ్ కోసం ప్రాసెస్ చేస్తారు, తద్వారా వ్యర్థాల పరిమాణం తగ్గుతుంది. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వివిధ పట్టణ, స్థానిక సంస్థలలో, కంపోస్ట్ యార్డుల్లో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ల ను ఏర్పాటు చేయడానికి ప్రాజెక్టులను ప్రారంభించింది. ఈ ఫెసిలిటీ సెంటర్లు రీసైక్లింగ్ చేయగలిగే పదార్థాలను వేరు చేసి, ప్రాసెస్ చేయడంలో సహాయపడతాయి, తద్వారా వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం పెరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణల ఆధ్వర్యంలో ఇటువంటి చర్యల ద్వారా రాష్ట్రంలోని పట్టణాలు స్థిరమైన వ్యర్థాల నిర్వహణ పర్యావరణ పరిరక్షణలో స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తాయి.

## కేంద్ర మంత్రిని కలిసిన రోడ్ద వెంకటరావు

**దొనకొండ ఫిబ్రవరి 14 పెన్ పవర్:**

ఒంగోలులోని బాలాజీ తిరుమల రావు ఫంక్షన్ హాల్ నందు బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు జగ్గం శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ని దొనకొండ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రోడ్ద వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు, అనంతరం కేంద్ర మంత్రితో దొనకొండలో పలు సమస్యలపై విన్నవించారు , ముఖ్యంగా దొనకొండ స్టేషన్ నందు ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల గురించి మాట్లాడడం జరిగింది ఆయన దానిపై స్పందించి హామీ ఇవ్వడం జరిగిందని రోడ్ద వెంకట్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దొనకొండ నాయకులు పోతురాజు వెంకట్రామయ్య, మండల అధ్యక్షులు మూఢమంచు మునయ్య,మండల బీసీ సెల్ వెంకట్ బత్తుల శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## అద్భుత ఫలితాలు సాధించిన శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల













**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 14:**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 5వ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాల్లో శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారని చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు తెలిపారు. బి సి ఏ విభాగమునందు షేక్ నౌ హర్ జహ 96 శాతంతో కాలేజీ ఫస్ట్. బీఎస్సీ (ఎంపీసీఎస్) విభాగము నందు చిర్రా కౌసల్య 92 శాతంతో కాలేజీ ఫస్ట్, బీకాం కంప్యూటర్స్ విభాగమునందు మాటూరి మేఘన 94 శాతం తో కాలేజీ ఫస్ట్. బీఎస్సీ (బి జెడ్ సి) విభాగమునందు చదలవాడ శ్రావ్య 93 శాతం తో కాలేజీ ఫస్ట్, బీకాం జనరల్ విభాగము నందు చప్పిడి హరికృష్ణ 89 శాతంతో కాలేజీ ఫస్ట్, బి ఎ విభాగమునందు చుండూరి రమణయ్య 86 శాతం కాలేజీ ఫస్ట్ సాధించారని రామకృష్ణారావు తెలిపారు. పై అద్భుత ఫలితాలు సాధించినటువంటి విద్యార్థిని, విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు అధ్యాపక అధ్యాపకేతార సిబ్బందిని కళాశాల కరస్పాండ్ సిహెచ్.రామకృష్ణ రావు , డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ , గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వి ఉషా చంద్రిక, జూనియర్ కళాశాల డీన్ పాతూరు వెంకటేశ్వర్లు, శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలిశెట్టి గీతా శ్రీనివాస రావు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ అంకమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించిన ఆనం







**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 14**

శుక్రవారం సాయంత్రం కందుకూరు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, తెదేపా నాయకులు చల్లా శ్రీనివాసరావు, కొడాలి కోటేశ్వరరావు, సోమినేని రవీంద్ర, అల్లం వెంకటేశ్వర్లు, మంచిరాజు వెంకట మురళీమోహన్, చీదెళ్ళ వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విశాఖ ఉక్కు ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు

## - కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

## - అట్టహాసంగా జరిగిన బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు సెగ్గం ప్రమాణ స్వీకారం





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 14**

నష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ఆదుకునేందుకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వం అన్న 11400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించడం జరిగిందని కేంద్ర భారీ, ఉక్కు పరిశ్రమ సహాయం మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. ఒంగోలు నగరంలోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన ప్రకాశంజిల్లా భాజపా నూతన అధ్యక్షత ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశ్రమ భవిష్యత్తు అభివృద్ధి పనులు నడిపించేందుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. స్టీల్ ఉత్పత్తిని 2030 సంవత్సరం నాటికి 300 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచే విధంగా కృషి చేస్తున్నామని వారు తెలిపారు. పరిశ్రమముకు మనుగడను కు ఏ విధమైన ఆటంకాలు ఉండవని వారు తెలిపారు. కొంతమంది కావాలని తప్పుగా పట్టించేందుకు ప్రకటనలు చేస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని వారన్నారు. నాలుగు నెలలుగా పేరుకుపోయిన బకాలిని కూడా అందించడం జరిగిందని వారు తెలిపారు. భారతీయ జనతా పార్టీ విశాఖ హక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం విశాఖ రైల్వే జోన్కు స్థలం కేటాయించాలని కారణంగానే రైల్వే జోన్ పక్రియ ఆగిపోయిందని దానిని ఇప్పుడు స్థల సేకరణ అయిన తర్వాత రైల్వే జోన్ ప్రకటించారని విధులు కూడా కేటాయించడం జరిగిందని పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న పీవీ శివారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలోకి తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు అందరూ పట్టుదలతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల పదాధికారుల సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, పార్టీ రాష్ట్ర నాయకులు నిడమనూరు కళ్యాణ చక్రవర్తిలు పార్టీ బలోపేతం అభివృద్ధి క్రింది స్థాయిలో సంక్షేమాలను పథకాలను తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీ వైపు ముగ్గు చూపే విధంగా పనిచేయాలని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తూ ఆయన నాయకత్వాన్ని బలపరుస్తున్నాయని అందుకోసమే పార్టీని మరింత అభివృద్ధి సాధిస్తే పరానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి చెత్తాను చాటుకొని రాష్ట్రస్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలని నాయకత్వం కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు గుండా శ్రీనివాసరావు, ఎస్ఎన్ పాడు మాజీ ఎమ్మెల్యే ధారా సాంబయ్య, జిల్లా ఇంచార్జ్ జి. రవిశంకర్, పివి కృష్ణారెడ్డి, సిరసనగండ్ల శ్రీనివాసరావు, డాక్టర్ కే నరసింహారావు, లక్ష్మీనారాయణ, బొద్దులూరు ఆంజనేయులు, సరోజిని, యోగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావును కలిసిన ఎపిటీఎఫ్ నాయకులు

**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి14**

కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావును మండల ఎపిటీఎఫ్ నాయకులు శుక్రవారం శీలంవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కదిరి పెద్దల్లుడు విష్ణు స్వరూప్ అకాలమరణం బాధాకరమని సానుభూతి వ్యక్తంచేశారు.అనంతరం విద్యారంగం అభివృద్ధికి ఎపిటీఎఫ్ సంఘం బలోపేతానికి తమసహకారం అందించాలని తెలిపి మండలంలో పాఠశాలల విలీన ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధికి చేసినకృషి చారిత్రాత్మకమని అన్నారు .అదేవిధంగా శీలంవారిపల్లెలో జూనియర్ కళాశాల ఏర్పాటుతో ఆర్థికస్థోమత లేక చదువు మానుకున్న పిల్లలకు ఉచితంగా స్వంతఖర్చుతో అన్నివసతులు కల్పించడం గొప్పవిషయమని తెలిపి పలువిషయాలు చర్చించారు. ఈసందర్భంగా కదిరిబాబురావు ను కలిసినవారిలో ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివాసులు, జె.యస్. ఆనంద్ బాబు, జి.రామకృష్ణ, డి.సుబ్బారాయుడు, అహ్మద్, సీఆర్పీ సతీష్, రమేష్ ,పలువురు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించండి.

### ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు






**పెన్ పవర్ పామూరు ఫిబ్రవరి14**

ఉమ్మడి కృష్ణా -గుంటూరు పట్టభద్రులు కూటమి ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ వినుకొండ నియోజకవర్గం పరిధిలోని నూజెండ్ల మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామంలోని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు పట్టభద్రులు ఓటర్లను కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల వారి ఆధ్వర్యంలో ఘనంగా తొలి దళిత ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 14:**

ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో తొలి దళిత ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య జయంతిని కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్ర రాష్ట్రములో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించాడు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు అవడము కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రేసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది. సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో ఒక దళిత కుటుంబములో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించాడు. ఐదుగురు పిల్లలున్న ఆ కుటుంబములో చివరివాడు సంజీవయ్య. ఆయన కుటుంబానికి సొంత భూమి లేకపోవడము వలన నేత పనిచేసి, కూలి చేసి జీవనము సాగించేవారు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో %ఐఐఉ్ప% జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యాడు, సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరాడు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశాడు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు అని తెలిపారు. డాక్టర్ ఎ. అరుణ కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఇంఛార్జ్ ఓ. ఎస్. ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై. ఫణీంద్ర కుమార్ష్మ తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మతసామరస్యాన్ని చాటి చూపిన అల్లినగరం హై స్కూల్ విద్యార్థులు

*కుల మతాలకు అతీతంగా చదువుల తల్లికి పూజలు చేసి నైవేద్యం సమర్పించిన విద్యార్థులు.*

*దేవుడు ఒక్కడే ఆ దైవం ఒక్కడే అని వెలుగెత్తి చాటిన విద్యార్థులు.*

*తమ పాఠశాల విద్యార్థులు భిన్నత్వంలో ఏకత్వం చాటి ఆదర్శంగా నిలిచారు అంటూ అభినందించిన హెచ్ఎం గురుస్వామి.*

*విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని గ్రామములో ఐకమత్యాన్ని పెంపొందింపచేయాలని హితవు*

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 14**



దేవుడు ఒక్కడే ఆ దైవం ఒక్కడే అంటూ నిరూపించేందుకు చదువుల తల్లి సరస్వతి దేవికి కులమతాలకు అతీతంగా పూజలు చేసి నైవేద్యం సమర్పించి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పిన అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ హై స్కూల్ విద్యార్థులు పెద్దలకు ఆదర్శంగా నిలిచారు. సమాజం రోజురోజుకు కులాలు, మతాలు వర్గాలుగా చీలిపోతూ భిన్నత్వంలో ఏకత్వానికి బదులుగా ఏకత్వంలో భిన్నత్వం పెరిగిపోతున్న నేటి రోజులలో అల్లినగరం హై స్కూల్ విద్యార్థులు అందుకు భిన్నంగా కుల మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచేందుకు శుక్రవారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమమే నిదర్శనంగా చెప్పవచ్చు. సరస్వతీ దేవి చదువుల తల్లి అయినప్పటికీ, తల్లిదండ్రుల భావాలను పునికి పుచ్చుకుంటూ అనేక పాఠశాలల్లో విద్యార్థులు కుల మతాలకు ప్రాధాన్యత ఇస్తూ, మీ దేవుడు, మా దేవుడు...మీ దేవత, మా దేవత అంటూ ఏ మతానికి చెందిన దేవుళ్లకు ప్రార్థన చేస్తూ పూజలు చేయడం సర్వసాధారణంగా జరుగుతూ వస్తున్నది. అయితే అల్లినగరంలోని హై స్కూల్ విద్యార్థులు కులాలు మతాలు వేరైనా తామంతా ఒక్కటే..తామంతా చదువుల తల్లి ఒడిలో సేద తీరుతూ, ఆ తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యావంతులమవుతున్నామని చెబుతూ శుక్రవారం ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో ఆ పాఠశాలలోని చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహానికి కులమతాలకు అతీతంగా విద్యార్థులందరూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాక అందరూ కలిసి సరస్వతి దేవికి నైవేద్యాన్ని తయారుచేసి పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలను ఉపాధ్యాయులకు, గ్రామ పెద్దలకు, విద్యార్థిని విద్యార్థులకు పంచిపెట్టి కొత్త వరవడికి శ్రీకారం చుట్టారు. ఆ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెబుతూ హిందూ ముస్లిం క్రిస్టియన్ అనే బేధాలు లేకుండా చదువుల తల్లి సరస్వతి దేవికి పూజలు నిర్వహించడం, తీర్థప్రసాదాలు స్వయంగా తయారు చేసి పంపిణీ చేయడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని ఇలాంటి అపురూప దృశ్యాన్ని తాను గతంలో చూడలేదని విద్యార్థులు అభినందనీయులని పేర్కొన్నారు. కులమతాలకతీతంగా విద్యార్థులు నిర్వహించిన పూజా కార్యక్రమాన్ని కొనియాడుతూ విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పూజా కార్యక్రమాలు, మతసామరస్యాన్ని నిరూపించిన అభ్యుదయ భావాలు, భిన్నత్వంలో ఏకత్వం భావనలను ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులు గ్రామ పెద్దలు కూడా పాటిస్తూ గ్రామాలలో మత సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ, కోటేశ్వరరావు ,సుజాత, చంద్రమోహన్ ,శివరాం, గురువయ్య, ప్రకాశరావు ,బోధనేతర సిబ్బంది పకీరయ్య ,అశ్వినీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరుల స్మరణదినోత్సవం




**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 14**

జమ్మూ కాశ్మీర్లో పాకిస్తాన్ ప్రేరేపిత జై షే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ జరిపిన ఆత్మాహుతి దాడిలో సి ఆర్ పి ఎఫ్ 40 మంది జవానులు మరణించిన సందర్భంగా భారతదేశమంతటా ఫిబ్రవరి 14న బ్లాక్ డే గా జరుపుకుంటుందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒంగోలు నగరంలోని బండమిట్ల సెంటర్లోని కార్గిల్ స్థూపం వద్ద వాసవి క్లబ్ ఒంగోల్ సిటిజన్స్, వాసవి క్లబ్ ఒంగోలు సంయుక్త ఆధ్వర్యంలో అమర జవానులకు నివాళులర్పించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యకరమంలో కార్గిల్ స్థూపంవద్ద అమరులైన వీర జవానులకు కొవ్వొత్తులు వెలిగించి నివాలు అర్పించి జోహార్లు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూమా శ్రీనివాసులు, ఒంగోలు క్లబ్ అధ్యక్షులు కొప్పురావూరి భరత సింహా, కార్యదర్శులు మద్దాలి శివప్రసాద్, కోశాధికారులు, జోన్ ఛైర్మన్ పబ్బిశెట్టి గోవర్ధన్, రీజియన్ ఛైర్మన్ సిహెచ్ సత్యనారాయణ, అధికారులు దర్శి మనోహర్ చంద్రశేఖర్, నేరెళ్ల శ్రీనివాసరావు, రాధా రమణ గుప్తా జంధ్యం, స్వర్ణ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి నిర్మూలనకు అందరు సహకరించాలి

**మానవ అక్రమ రవాణా ఒక నేరం -మైనర్ బాల బాలికలతో వెట్టి చాకిరి చేయిస్తున్న వారికి రెండేళ్ల జైలు శిక్ష.**

**బంగారు బాల్యం ,బాల బాలికల హక్కు- వెట్టి చాకిరి ,మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పించిన పౌర సమాచారాల శాఖ.**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 14**



బాల బాలికలతో వెట్టిచాకిరి చేయించడం ,మానవ అక్రమ రవాణా బంగారు బాల్యానికి అవరోధం కల్పించడం చట్ట రీత్యా నేరమని వివరిస్తూ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొమరోలు విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఆదేశాల మేరకు పౌర సమాచార శాఖ సిబ్బంది ప్రత్యేక వాహనం ద్వారా ప్రసారాలు ప్రసారం చేస్తూ విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ సందర్భంగా కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఆ సందర్భంగా మైనర్ బాల బాలికల తో ఫ్యాక్టరీలు, కర్మాగారాలు, ఇటుకలబట్టీలు, హోటల్లు టీ స్టాల్స్ తదితర వాటిల్లో మైనర్ బాల బాలికలను బాల కార్మికులుగా మారుస్తూ వారితో వెట్టి చాకిరి చేయించటాన్ని ప్రభుత్వాలు నిషేధించాయన్నారు. చదువుకునే వయసులో బాల బాలికలు పాఠశాలలో ఉండాలి తప్ప వెట్టిచాకిరీ పనులలో ఉండకూడదన్నది ప్రభుత్వ ఆశయమని వివరించారు. బంగారు బాల్యంలో భాగమైన బాల్య వివాహాల నిషేధం, బాల బాలికల హక్కులు ,వలసలు, అక్రమ రవాణా ,ప్రయాణాలలో రక్షణ తదితర అంశాలపై వీడియో చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు .ఆ కార్యక్రమంలో కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఎంఈఓ లు వెంకటేశ్వర్లు, బొర్రా వెంకటరత్నం, ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ ,సైన్సు ఉపాధ్యాయులు విశ్వరూప చారి ,ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్ ,కొమరోలు హెడ్ కానిస్టేబుల్ నారాయణ ,కానిస్టేబుల్ శివరామకృష్ణ ,సి ఆర్ పి కే పుల్లయ్య తో పాటు ప్రభుత్వ హైస్కూల్ బాల బాలికలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై వి.బాలకృష్ణ.

**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 13:**

ఎడ్లపాడు మండల పరిధిలోని జాతీయ రహదారి వెంబడి తిమ్మాపురం సెంటర్(బైపాస్) సమీపంలో ఎడ్లపాడు ఎస్.ఐ వి.బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం ప్రత్యేక వాహన తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ.. ఎలాంటి పత్రాలు లేకుండా వాహనాలు నడపకూడదని నంబర్ ప్లేట్ వాహనాలను,ట్యాంపరింగ్ చేసిన, సగం నంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనదారులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. తప్పనిసరి హెల్మెట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడిపితే ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే క్రిమినల్ కేసులు తప్పవని ఎస్సై అన్నారు. అనంతరం పలు వాహనదారులకు సూచించిన సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

### దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి

# ఘన నివాళి అర్పించిన ఎస్పీ








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 14:**

తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు శ్రీ దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. తొలి దళిత ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో అయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం దామోదరం సంజీవయ్య విద్యాభ్యాసం, నిస్వార్ధ రాజకీయ జీవితం గురించి పోలీస్ సిబ్బందికి వివరించారు. మిఠాయిలు పంచి సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు నగరంలో నేడు అంతర్భాగంగా ఉన్న కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో ఓ సామాన్య నిరుపేద దళిత కుటుంబంలో మునెయ్య, సుంకలమ్మ దంపతులకు 1921 ఫిబ్రవరి 14న దామోదరం సంజీవయ్య జన్మించారని తెలిపారు. స్వగ్రామంలో 4వ తరగతి వరకు చదివి కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీ పాఠశాలలో విద్యను అభ్యసించి, కర్నూలు మున్సిపాలిటి ఉన్నత పాఠశాలలో చేరి 1938 లో %ఐ.ఐ.ఉ.p% (ఎస్.ఎస్.ఎల్.సి) జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యాడన్నారు. సంజీవయ్యకు చదువు పట్ల అమిత ఆసక్తిని గుర్తించిన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సంజీవయ్య చదువులో ఒక్కో మెట్టు ఎక్కుతు మద్రాస్‌లో న్యాయవిద్యను అభ్యసించారాని తెలిపారు. పిన్న వయస్సులోనే రాజకీయాలలోకి ప్రవేశించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ లలో పలు మంత్రిపదవులు చేపట్టారన్నారు. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందన్నారు. 1960లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి దళిత ముఖ్యమంత్రి గా కీర్తినీ ఆర్జించారని తెలిపారు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించిన నిస్వార్ధ రాజకీయ నాయకుడు సంజీవయ్య అని తెలిపారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఇలాంటి మహనీయుల వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఓ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఆర్.ఐ మౌలుద్దీన్ డిపిఓ లో విధులు నిర్వహించే వివిధ విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు అశ్రు నివాళులు

### బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు




**పెన్ పవర్ బ్యూరోబాపట్ల ఫిబ్రవరి 14:**

బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించిన మాజీ సైనికులు. 2019 ఫిబ్రవరి 14 వ తేదీన జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన 40 మంది వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ బాపట్ల పట్టణంలో బ్లాక్ డే సందర్భంగా బాపట్ల జిల్లా మాజీ సైనికులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పుల్వామా అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉంది అని తెలియ జేశారు. పుల్వామా లాంటి ఘటనలను మాజీ సైనికుల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపి, ఇలాంటి పిరికిపందుల చర్యలకు భారతీయ జవాన్లు ఏమాత్రం వెనుకంజ వేసే ప్రసక్తే ఉండదు అని తెలియ జేయటమే కాకుండా, ఉగ్రవాదులను మట్టు బెట్టటానికి భారతీయ సేనలకు అత్యుత్తమమైన శిక్షణ కలిగి ఉంటారు అని తెలియ జేశారు. పుల్వామా ఘటనలో అశువులు బాసిన వీర సైనికుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేసి, అమరవీరులకు జోహార్లు అర్పించి, భారత మాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ షేక్ కరిమిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు %బనీఖీ% కృష్ణా రావు, వల్లూరి భావన్నారాయణ, కే ఆంజనేయులు, పి రాధా కృష్ణ మూర్తి, రుక్మ ధర రావు, బసివి రెడ్డి, పీతా సారథి మొదలగువారు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా దామోదరం సంజీవయ్యజయంతి కార్యక్రమం



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 14**

చిలకలూరిపేట : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్;రాష్ట్ర రెండవ; ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి.దామోదరం సంజీవయ్య; జయంతి కార్యక్రమం ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్ షేక్ అబ్దుల్ రహీం,రెవిన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు, ఇంజనీరింగ్ చల్లా శ్రీనివాసరావు,ఆర్ఐ షేక్ అబ్దుల్ ఖాదర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమణారావు, టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వర్లు , తదితర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 14**

చిలకలూరిపేట పట్టణంలోని చౌత్ర సెంటర్లో వున్న జ్ఞానేశ్వర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ( గార్డ్స్) కార్యాలయంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మన రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం జరిగింది. సంస్థ డైరెక్టర్ , మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు దాసరి చిట్టి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. తొలుత సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డు ఎక్సైజ్ సి. ఐ గోరంట్ల నారాయణ మాట్లాడుతూ ఎన్నో ప్రతిబంధకాలు, వివక్ష ఎదుర్కొన్నప్పటికీ సంజీవయ్య సమర్ధవంతంగా పని చేశారన్నారు. ముఖ్యమంత్రి పదవికి వన్నెతెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ యం.రాధాక్రిష్ణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాయుడు వాసు, టిడిపి నాయకులు గుంజి వీరాంజనేయులు, సిపిఎం నాయకులు టి.ప్రతాపరెడ్డి , సంస్థ సభ్యులు జెర్రిపోతు బుల్లిబాబు, వాడ్లన చంద్రం , తదితరులున్నారు.

## పనితీరులో ప్రథమ స్థానంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

### సి.యం.ఆదేశాలను తుచా పాటిస్తున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు
### చిత్తూరు పార్లమెంటు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డి ప్రసాదరావు
### దగ్గుమళ్ళ చిత్తశుద్ధిని కొనియాడుతున్న టిడిపి శ్రేణులు, ప్రజలు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 14:**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజారిటీతో చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా గెలిచిన చిత్తూరు ఎంపీ ప్రసాదరావు.. పనితీరులో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.., సహచర ఎంపీలతో కలిసి రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలు, హక్కులను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, టిడిపి, బిజేపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు జిల్లా అధికారుల సమన్వయంతో తన చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నారు. పల్లె ప్రాంతాలన్నీ ప్రగతి వైపు పయనించాలనే ధృఢ సంకల్పంతో... ప్రణాళికలను రచించుకొని.., మొన్న జరిగిన లోక్ సభ శీతాకాల సమావేశాకు 95శాతం హాజరై..,31 ప్రశ్నలను సంధించి.., అభివృద్ధి ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి విశేషంగా కృషి చేశారు. విద్యా, వైద్యం, త్రాగు నీరు, సిసి రోడ్లు ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాల కల్పన కోసం తన ఎంపీ నిధులను వెచ్చించారు. పరిపాలన అంశాల్లో అపార అనుభవం ఉన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ.. అడ్మినిస్ట్రేషన్ లో తనదైన శైలిలో ముద్ర వేస్తున్నారు. ఫలితంగా పనితీరులో ప్రథమంగా నిలిచి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలచేత ప్రశంసలందుకుంటున్నారు.

## నిరుద్యోగయువత, ఉపాధ్యాయులు, మేథావుల వాణిని ఆలపాటి చట్టసభల్లో బలంగా వినిపిస్తాడు : మాజీమంత్రి ప్రత్తిపాటి



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 14:**

చిలకలూరిపేట:నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, మేథావుల గొంతుకగా మారి పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చట్టసభల్లో ఆయా వర్గాల వాణిని బలంగా వినిపిస్తాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల,డీ.ఆర్.ఎన్.ఎస్.సీ.వీ.ఎస్ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్స్ ని కలిసి కూటమిపార్టీల తరుపున ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటిని గెలిపించాలని కోరారు. నిరుద్యోగ యువత జీవితాలు చక్కబెట్టేందుకు, గాడితప్పిన రాష్ట్రాన్నిచక్కదిద్దుతూ కూటమిప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తోందన్న ప్రత్తిపాటి, త్వరలోనే రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు రానున్నాయన్నారు. భారీ పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాల కల్పన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచనా విధానాలతో ముందుకెళు తున్నట్టు ఆయన చెప్పారు. ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను కూడా ప్రభుత్వం దశలవారీగా భర్తీ చేస్తుందని పుల్లారావు తెలిపారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ యువత, ఉపాధ్యాయులతో పాటు ప్రజల పక్షాన నిలిచి, అన్నివేళలా వారికి అండగా నిలుస్తాడని పుల్లారావు చెప్పారు. ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహాయసహకారాలు అందించాలని మాజీమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనా ఇంచార్జి తోట రాజా రమేష్, బీజేపీ నాయకులు జయారామి రెడ్డి, టీడీపి నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, తేళ్ల సుబ్బారావు, నెల్లూరి సదా శివరావు, మద్దుమల రవి, నరసింహారావు మాస్టర్, బేరింగ్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 14:**

భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించడానికి ప్రభుత్వం నిధులను విడుదల చేసిందన్నారు. ఒక్కొక్క ఇంకుడు గుంత నిర్మించడానికి రూ.16,000లు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 261 అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిబంధనలు అనుసరించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. 256 గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రత్నబాబు, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంశీని పక్కాగా బుక్ చేస్తున్నారే

**విజయవాడ, ఫిబ్రవరి 15, పెన్ పవర్:** వల్లభనేని వంశీ అరెస్టుపై టీడీపీ, వైసీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ నేతలు ఖండిస్తుంటే.. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయ్యిందని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. లిస్టులో మరికొందరు ఉన్నట్టు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. కిడ్నాప్, దాడికి సంబంధించిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. వంశీకి నోటీసులు ఇచ్చారు. వంశీని అరెస్టు చేస్తున్నట్టు ఆయన భార్యకు పోలీసులు తెలియజేశారు. అయితే ఈ వ్యవహారంపై వైసీపీ, టీడీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ ఖండించగా.. టీడీపీ నాయకులు సమర్థిస్తున్నారు.'వంశీ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం. ఉపసంహరించుకున్న కేసులో అరెస్ట్ ఏంటి. కక్షపూరిత రాజకీయాలు ఉండకూడదు. ఇలాంటి రాజకీయాలు మంచిది కాదు' అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనకి వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ ప్రత్యక్ష ఉదాహరణ. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు కేసు వెనక్కి తీసుకున్నాడు. అయినా అక్రమంగా వంశీని అరెస్ట్ చేయడమేంటి? వంశీ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పలువురు వైసీపీ నేతలు స్పష్టం చేశారు'వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైంది. వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగింది. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుంది. వంశీ, అతని అనుచరులు నా ఇంటి పైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నేను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి' అని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం డిమాండ్ చేశారు.వంశీపై కేసులు నమోదు చేసే క్రమంలో పోలీసులు ఆధారాలు క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వంశీపై ఫిర్యాదు చేసిన కిరణ్, సత్య వర్ధన్ కుల ధ్రువీకరణ పత్రాల కావాలంటూ విజయవాడ రూరల్ ఎమ్మార్వోకు విజయవాడ ఏసిపి దామోదర్ లేఖ రాశారు. వల్లభనేని వంశీతో పాటు మరికొందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినందుకు ఫిర్యాదుదారుల కుల దృవీకరణ పత్రం అవసరం ఏర్పడింది.కేసు విచారణ ముందుకు వెళ్లాలంటే ఫిర్యాదు దారుల కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అంటున్నారు విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్. ఏసీపీ లేఖతో రెవిన్యూ అధికారులను రామవరప్పాడులోని సత్యవర్ధన్ ఇంటికి వెళ్లారు. అక్కడ తాళాలు వేసి ఉన్నాయి. ఆయన ఫ్యామిలీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. రామవరపాడులో ఇంట్లో ఎవరు అందుబాటులో లేనందున రెవెన్యూ అధికారులు వెనుదిరిగారు.వంశీతోపాటు మరికొందరిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఫిర్యాదుదారుల కమ్యూనిటీ నిర్ధారించాల్సి వుంది. ఇదిలావుండగా వారం రోజులుగా సత్య వర్ధన్‌ను విశాఖపట్నంలో బంధించారు వంశీ అనుచరులు. సత్యవర్ధన్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్యామిలీ సభ్యులు. వర్ధన్ మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వైజాగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వంశీ అనుచరుల నుంచి సత్యవర్ధన్ ను కాపాడారు పోలీసులు.ఇదిలావుండగా పోలీసుల తీరుపై వంశీ లాయర్లు మండిపడ్డారు. గంటకు పైగా కృష్ణలంక పీఎస్ లో వల్లభనేని వంశీ ఉంచి విచారించారు పోలీసులు. ఆయన నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. మరి న్యాయమూర్తి ముందు ఇవాళ వంశీని హాజరుపరుస్తారా లేదా అనేది చూడాలి.



కేసు ఏంటీ..

రెండేళ్ల కిందట గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి జరిగింది. రాళ్లు, కర్రలతో కొందరు దాడికి తెగబడ్డారు. ఓ కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పార్టీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే.. అతన్ని బెదిరించి, కిడ్నాప్ చేసి.. దాడి చేసినట్టు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.

పక్కాగా సెక్షన్లు

వల్లభనేని వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. 140 (1), 308, 351 (3), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ 71వ నిందితుడిగా ఉన్నారు. అయితే పోలీసులు గత నాలుగు గంటలుగా సత్యవర్ధన్ కిడ్నాప్ పైనే ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కోర్టులో అఫడవిట్ ను విత్ డ్రా చేసుకోవడం వెనక ఆయనను బెదిరించారన్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రశ్నిస్తున్నారు. పది లక్షల రూపాయల నగదును కూడా సత్యవర్ధన్ కు ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో వల్లభనేని వంశీతో పాటు మరో ఐదుగురిపైన కూడా కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పెట్టిన కేసులు నాన్ బెయిల్ బుల్ వి ఉండటంతో ఆయనకు బెయిల్ వచ్చే అవకాశాలు ఇప్పట్లో లేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. విశాఖలో ఉన్న సత్యవర్ధన్ ను కూడా విజయవాడకు తీసుకు వచ్చి పటమట పోలీస్ స్టేషన్ లో విచారణ జరుపుతున్నారు. సత్యవర్ధన్ స్టేట్ మెంట్ ను కూడా రికార్డు చేస్తున్నారు. పకడ్బందీగా పోలీసులు ఈ కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో ఇప్పటి వరకూ తమకు చెప్పలేదని వంశీ సతీమణి తెలిపారు. పోలీసులు ఇప్పటి వరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని భార్య పంకజ శ్రీ అన్నారు. అయితే విచారణ ముగిసిన తర్వాత వల్లభనేని వంశీని వైద్య పరీక్షలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో హాజరుపర్చనున్నారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా పోలీసులు 144 సెక్షన్ విధించారు

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రోజాకు బిగిస్తున్న ఉచ్చు

**తిరుపతి, ఫిబ్రవరి 15, పెన్ పవర్:** ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. మంత్రిపదవి వచ్చిన తర్వాత... ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. అయితే మంత్రి వర్గ పునర్వ్యస్తీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. దీంతో రోజాకు రానున్న రోజులు కష్టాలు తప్పవని వైసీపీ నేతలే చెబుతున్నారు.



నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రిలాక్స్ మూడ్ లో చంద్రన్న

**విజయవాడ, ఫిబ్రవరి 14,పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాక ముందు ఒకలా ఉంటారు. వచ్చిన తర్వాత మరొకలా వ్యవహరించేవారు. అయితే ఈసారి మాత్రం గత పధ్నాలుగు ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కనిపించని మార్పు చంద్రబాబులో ఇప్పుడు కనిపిస్తుంది. గత పధ్నాలుగేళ్లు చంద్రబాబు నిర్వరామంగా రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. తనకుతానే రాష్ట్రానికి సీఈవోగా ప్రకటించుకున్నారు. ఆయన నాడు ఉంటే సీఎం ఆఫీసులో లేకుంటే జిల్లాల పర్యటనల్లో మరీ లేకపోతే పార్టీ కార్యాలయంలో... ఇలా గడిచేది ఆయన దినచర్య. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా 2014 నుంచి 2019 వరకూ దాదాపు అదే పంథాను కొనసాగించారు. కానీ ఈసారి మాత్రం ఆయనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. రిలాక్స్ మూడ్ లో కనిపిస్తున్నారు. అంటే గతంలో మాదిరిగా అధికారులపై హడావిడి చేయడం కనిపించడం లేదు. ఆకస్మిక తనిఖీలు లేవు.తనను 1995 నాటి ముఖ్యమంత్రిగా చూస్తారని చంద్రబాబు ఆ మధ్య చెప్పినప్పటికీ ఆ విధమైన పోకడలకు ఆయన పోవడం లేదు. ఎంత కష్టపడినా ఇంతేలా అనుకున్నారో? మరి మరో కారణమో తెలియదు కానీ నాటి చంద్రబాబులో ఉన్న ఫైర్ కనిపించడం లేదన్నది ఆయనను దగ్గర నుంచి గమనిస్తున్న నేతలు చెబుతున్నారు. నాడు సెక్రటేరియట్ లో ఎనిమిదన్నర గంటల వరకూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించేవారు. తర్వాత ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వచ్చేవారు. అక్కడ నేతలతో దాదాపు రాత్రి పది గంటల వరకూ చర్చించే వారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? నేతలకూ దూరంగానే... కానీ ఇప్పుడు నేతలతో చర్చించడం పూర్తిగా మానేశారంటున్నారు. ఏదైనా ఎన్నికలుంటే తప్ప ఆ జిల్లా నేతలతోనూ పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలతో సమావేశమవ్వడం లేదు. ఇక ప్రతి శనివారం పార్టీ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లాలనుకున్నా పని వత్తిడితో అన్ని సార్లూ అది సాధ్యం కావడం లేదు. కానీ వీలున్నప్పుడల్లా శనివారం మాత్రం పార్టీ ఆఫీసుకు వెళ్లి కార్యకర్తల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరోవైపు ఆదివారం అయితే ఆయన చాలా రిలాక్స్ గా కనిపిస్తున్నారు. వీలయితే శని, ఆదివారాలు హైదరాబాద్ వెళ్లిపోతారు. మంత్రులకు కూడా ఆదివారాలు ఫ్యామిలీలతో గడపాలని చంద్రబాబు చెప్పడం చూసి ఆయనలో వచ్చిన మార్పుకు సీనియర్ నేతలు విస్తుపోతున్నారు. ఒకనాడు తాను నిద్రపోను.. మిమ్మల్ని నిద్రపోనివ్వననే నినాదం చంద్రబాబు అందిపుచ్చుకున్నారు. అలుపెరగకుండా పనిచేశారు. కానీ 2024 ఎన్నికల తర్వాత మాత్రం ఉదయం పదకొండు లేదా పన్నెండు గంటలకు సచివాలయానికి వస్తారు. తిరిగి ఆరు గంటలకు ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకుంటున్నారు. లోకేష్ చేతికి రాజకీయంగా అందిరావడంతో పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. జిల్లాలో నేతల మధ్య విభేదాలనుకూడా లోకేష్ పరిష్కరిస్తుండటంతో చంద్రబాబుకు పెద్దగా రాజకీయంగా పనిలేకుండా పోయిందంటున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే ఆయన పరిమితమవుతూ తన ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకుంటున్నారని చెబుతున్నారు. మొత్తం మీద 1995 నాటి చంద్రబాబుకు 2025 నాటి చంద్రబాబుకు మధ్య ముప్ఫయి ఏళ్ల తేడా స్పష్టంగా కనిపిస్తుందన్నది పార్టీవర్గాల టాక్.



నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# నెక్ట్స్ కొడాలేనా

**విజయవాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:** వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ అవుతున్నారు. తాజాగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ తో మరో టాపిక్ ఏపీలో నడుస్తుంది. తర్వాత ఎవరు? తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతంగా ఉన్న కృష్ణా జిల్లాలో వల్లభనేని వంశీ పార్టీని ధిక్కరించి చంద్రబాబు కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా, లోకేష్ పై సయితం అనేక వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఇక వల్లభనేని వంశీపై రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు ఆయనను ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. మరోవైపు వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత నెక్స్ అరెస్ట్ ఆ వైసీపీ నేత వైపు అన్ని వేళ్లూ చూపుతున్నాయి.టీడీపీ టార్గెట్ లో కొడాలి నాని ప్రధానంగా ఉన్నారు. కొడాలి నానిని కూటమి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓడించింది. టీడీపీలో ఎదిగిన కొడాలి నాని తర్వాత వైసీపీలోకి మారిపోయారు. వల్లభనేని వంశీ తరహాలోనే చంద్రబాబు, లోకేష్ ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. దీంతో పాటు అమరావతి రైతులు యాత్రగా బయలుదేరి గుడివాడ కు వచ్చినప్పుడు అక్కడ జరిగిన అల్లర్లతో కూడా ఆయన టీడీపీ అధినాయకత్వానికి కంటగింపుగా తయారయ్యారు. బాలకృష్ణ నుంచి ఎవరినీ వదిలిపెట్టకుండా విమర్శలు చేసే కొడాలి నాని ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి ఎక్కువ సమయం హైదరాబాద్ కే పరిమితమయ్యారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? కార్యకర్తలు, నేతల ఒత్తిడితో... గుడివాడకు అప్పుడప్పుడూ వచ్చిపోతున్నారు. ఆయనపై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. ఆయన అనుచరులను అరెస్ట్ చేశారు. కొడాలి నాని ప్రధాన అనుచరులను ఇటీవల అరెస్ట్ చేయడంతో నాని అరెస్ట్ కూడా త్వరలోనే ఉంటుందని అందరూ భావించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో టీడీపీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వం తొలుత వల్లభనేని వంశీ, కొడాలి నానిలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వారిని అలా వదిలిపెడితే ఎలా ఊరుకుంటామని అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కొడాలి నాని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరుతో టీడీపీ నేతలు కూడా ఆగ్రహంగా ఉన్నారు. కొడాలి నానిని కంట్రోల్ చేయాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతలు చెబుతూనే ఉన్నారు. . ఇప్పుడు వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడంతో నెక్స్ టార్గెట్ కొడాలి నాని అంటూ సోషల్ మీడియాలో హోరెత్తిపోతుంది. కొడాలి నాని కూడా ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉన్నారు. కొడాలి నానిని తొలిసారి ఓడించి ఊపుమీదున్న టీడీపీ నేతలు ఆయనను అరెస్ట్ చేసి తమ సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నారు. వైసీపీ హయాంలో అనేక మంది కొడాలి నాని చేతిలో ఇబ్బదులు పడ్డారు. వారి చేత ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫిర్యాదులు అందిన వెంటనే కొడాలి నానిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. అయితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని టీడీపీ అగ్రనాయకత్వం చెబుతున్నా కొడాలి నానీ గెట్ రెడీ అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# గ్రాడ్యేయేట్ ఎన్నికల ప్రచార జోరు

**కాకినాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు.స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు. స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# చికెన్ ప్లేస్ లోకి మటన్...

**ఏలూరు, ఫిబ్రవరి 14,పెన్ పవర్:** వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందట.. అలా ఉంది.. ఇప్పుడు బర్డ్‌ఫ్లూ వైరస్ శుభకార్యాలయాలపై ఎఫెక్ట్ పడుతోంది. మహూర్తాలు బాగున్నాయని పెళ్లిలు, ఇతర శుభకార్యక్రమాలు ఎక్కువ పెట్టుకున్నారురర జనాలు. సడెన్‌గా బర్డ్‌ఫ్లూ రావడంతో దాని ఎఫెక్ట్ భోజనాలపై తీవ్రంగా పడిందని అంటున్నారు నిర్వాహకులు. ఇటీవల కాలంలో ప్రతీ వేడుకకు ముక్కలేకుండా ముద్దదిగదని పరిస్థితి నెలకొంది. చాలా మంది నాన్‌వెజ్ వంటకాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు పెళ్లి వేడుక రోజున కేవలం వెజ్ వంటకాలు వడ్డిస్తున్నప్పటికీ ఆ తరువాత జరిపే వేడుకలకు, రిసెప్షన్లకు మాంసాహార వంటకాలు తప్పనిసరి చేస్తున్నారు.బర్డ్ ఫ్లూ పుణ్యమా అని నాన్‌వెజ్ వంటకాల్లో చికెన్ స్థానంలో మటన్ వచ్చి చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల లక్షల్లో కోళ్లు మృత్యువాతపడడం, బర్డ్‌ఫ్లూ వైరస్ చాలా వేగంగా వ్యాప్తి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టడి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వైరస్ ప్రభావం లేదని చెబుతున్నా జనం భయం మాత్రం పోలేదు. ఈ క్రమంలోనే చికెన్, కోడిగుడ్లు అమ్మకాలు పడిపోతున్నాయి. అంతే కాదు పంక్షన్ల మెనూ నుంచి చికెన్ ఐటెం తీసేసి దాని స్థానంలో మటన్ చేర్చుతున్నారు. దీంతో ఒక్కసారిగా ఖర్చు భారీగా పెరగడంతో లబోదిబో మంటున్నారు నిర్వాహకులు. కిలో చికెన్ రూ.250 అదే కిలో మటన్ ధర 800 పైమాటే.. వైరస్ ఉన్నందున మెనూ మార్చాల్సిన పరిస్థితి వచ్చిందని అంటున్నారు. దీని బట్టి ఒక్కో కిలోకు సుమారు రూ.500 అదనంగా ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా పంక్షన్లలో చికెన్‌లోనే మూడు నాలుగు రకాల ఐటెమ్స్ పెట్టి కేవలం కర్రీ వరకు మటన్ వండుతుంటారు. ఇప్పుడు మొత్తం మటన్ వండాల్సి వస్తోంది. మటన్ బిర్యానీ వంటి ఐటెం చేయించడంతో ఖర్చు పెరిగిపోతుందంటున్నారు. మరికొన్ని పంక్షన్లలో ఫిష్‌కు ప్రాధాన్యనిస్తున్నారు. దీని వల్ల కూడా ఖర్చు భారీగా పెరిగిపోయిన పరిస్థితి. ఒక కిలో ఫిష్ రూ.300 నుంచి రూ.500 వరకు ఉండడంతో ఫిష్ వంటకాలు చేయించాలన్నా అదనపు ఖర్చు అవుతోంది. బయట తప్పక తినాల్సిన పరిస్థితుల్లో ఎక్కువ శాతం మంది విజిటేరియన్ భోజనానికే ప్రాధాన్యతనిస్తారు. అయితే మాంసాహార ప్రియులు మాత్రం మటన్, ఫిష్‌లతో చేసిన ఐటెమ్స్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెబుతున్నారు. తీరా తినేశాక బిల్లు చూసి ఘొల్లుమనే పరిస్థితి ఉంటుందని చెప్పుకుంటున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# విజేతకు రూ. 20 కోట్లు.. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్ మనీ వివరాలు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్ మనీ వివరాలను ఐసీసీ శుక్రవారం (ఫిబ్రవరి 14) వెల్లడించింది. పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో గెలిచిన జట్టు భారీ మొత్తం అందుకోనుంది. విజేతగా నిలిచిన జట్టుకు %వి%2.24 మిలియన్ల ప్రైజ్ మనీ దక్కనుంది. భారత కరెన్సీలో ఇది అక్షరాలా రూ.20.8 కోట్ల రూపాయాలు. చివరిసారిగా జరిగిన 2017 ఎడిషన్ కంటే 53 శాతం టోర్నీ ప్రైజ్ మనీ పెరగడం విశేషం. రన్నరప్ గా నిలిచిన జట్టుకు 1.12 మిలియన్లు (రూ. 10.4 కోట్లు) అందజేస్తారు. సెమీఫైనల్ లో ఓడిపోయిన జట్లకు రూ. 5.20 కోట్లు.. గ్రూప్ దశలో గెలిచిన ప్రతి గెలుపుకు రూ. 29.5 లక్షలు లభిస్తాయి. ఐదవ, ఆరవ స్థానంలో నిలిచిన జట్లకు రూ.3.04 కోట్లు.. ఏడవ, ఎనిమిదవ స్థానంలో నిలిచిన జట్లకు రూ. 1.21 కోట్లు ప్రైజ్ మనీ దక్కుతుంది. 1996 తర్వాత పాకిస్తాన్ ఐసీసీ ఈవెంట్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 19 నుంచి జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటాయి.

నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ-ఫైనల్‌కు చేరుకుంటాయి. వన్డే ఫార్మాట్ లో టాప్ 8 జట్లు ఆడే ఈ టోర్నీపై భారీ హైప్ నెలకొంది. తొమ్మిదో ఎడిషన్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు జరుగుతుంది. పాకిస్తాన్,దుబాయ్ వేదికలుగా ఈ మెగా టోర్నీ జరగనుంది. పాకిస్థాన్ లోని లాహోర్, కరాచీ, రావల్పిండి ఎనిమిది జట్లు ఆడే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

భారత జట్టు పాల్గొనే మ్యాచ్‌లు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. ఈ మెగా టోర్నీ కోసం పాకిస్థాన్, భారత్ జట్లు తప్ప మిగిలిన దేశాలు తన స్క్వాడ్ లను ప్రకటించాయి. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ గ్రూప్ ఏ లో ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్ బి లో ఉన్నాయి.

**మార్చి 4: సెమీ-ఫైనల్ 1 (దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్)**

**మార్చి 5:సెమీ-ఫైనల్ 2 (గడాఫీ స్టేడియం, లాహోర్)**

**మార్చి 9: ఫైనల్ (గడాఫీ స్టేడియం, లాహోర్)**

# వన్డేల్లో బాబర్ వండర్.. కోహ్లీని వెనక్కి నెట్టి ప్రపంచ రికార్డ్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ లో ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ముఖ్యంగా పరిమిత ఓవర్ల క్రికెట్ లో దాదాపు సగం రికార్డులు విరాట్ తన ఖాతాలో వేసుకున్నాడు. సచిన్ రికార్డ్స్ ఒకొక్కటిగా బ్రేక్ చేస్తూ ఆల్ టైం బెస్ట్ బ్యాటర్ గా ముందకెళ్తున్నాడు. అయితే సమీప భవిష్యత్తులో కోహ్లీ రికార్డ్స్ బ్రేక్ చేయడం బాబర్ అజామ్ కే సాధ్యమని ఇప్పటికీ చాలామంది క్రికెట్ ఫ్యాన్స్, ఎక్స్ పర్ట్స్ భావిస్తున్నారు. ఇందులో భాగంగా కోహ్లీని వెనక్కి నెట్టి వన్డేల్లో బాబర్ ఆల్ టైం రికార్డ్ ను ఒకటి నెలకొల్పాడు. ట్రై-సిరీస్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బాబర్ అజామ్ 34 బంతుల్లో 29 పరుగులు పరుగులు చేశాడు. ఈ క్రమంలో వన్డేల్లో అత్యంత వేగంగా 6000 పరుగుల మైలురాయిని అందుకున్న ఆటగాడిగా మాజీ సౌతాఫ్రికా బ్యాటర్ హషీమ్ ఆమ్లా రికార్డ్ ను సమం చేశాడు. రెండో స్థానంలో కొనసాగుతున్న కోహ్లీని బాబర్ వెనక్కి నెట్టి ఈ ఘనత సాధించడం విశేషం. విరాట్ కోహ్లీకి వన్డేల్లో 6,000 పరుగులు చేయడానికి 136 ఇన్నింగ్స్‌లు తీసుకోగా.. బాబర్, ఆమ్లాకు 123 ఇన్నింగ్స్ లే అవసరమయ్యాయి. విలియంసన్, వార్నర్ 139 ఇన్నింగ్స్ ల్లో 6000 పరుగులు పూర్తి చేసుకొని నాలుగో స్థానంలో నిలిచారు.

బాబర్ ఇటీవలే పెద్దగా ఫామ్ లో లేకపోయినా అతను వరల్డ్ రికార్డ్ సమం చేయడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న ట్రై సిరీస్ లో తొలి మూడు వన్డేల్లో వరుసగా 10,23,29 పరుగులు చేసి విఫలమయ్యాడు. చివరిసారిగా బాబర్ 2023 లో నేపాల్ పై వన్డేల్లో సెంచరీ చేశాడు. ఆ తర్వాత ఆసియా కప్, వరల్డ్ కప్ లో విఫలమయ్యాడు. దీంతో క్రమంగా బాబర్ ఫామ్ దిగజారుతూ వస్తుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేస్తున్న న్యూజిలాండ్ 30 ఓవర్లలో 120 పరుగులు చేసింది. క్రీజ్ లో మొహమ్మద్ రిజ్వాన్(33), సల్మాన్ అఘా (31) ఉన్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ కాదు.. గాయాల ట్రోఫీ: మెగా టోర్నీ నుంచి మరొకరు ఔట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో ఆటగాళ్లను గాయాలు వేధిస్తున్నాయి. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లకు ఈ టోర్నీ బ్యాడ్ లక్ అనే చెప్పాలి. అరడజను మంది స్టార్ ఫాస్ట్ బౌలర్లు గాయాల కారణంగా ఈ మెగా టోర్నీకి దూరమయ్యారు. తాజాగా ఈ లిస్టులో మరొక యువ పేసర్ చేరాడు. న్యూజిలాండ్ యువ ఫాస్ట్ బౌలర్ బెన్ సియర్స్ తొడ కండరాల గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తానికి దూరమయ్యాడు. న్యూజిలాండ్ క్రికెట్ సియర్స్ స్థానంలో జాకబ్ డఫీని ఎంపిక చేసింది."బుధవారం కరాచీలో జట్టు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో సియర్స్ ఎడమ తొడకు గాయమై నొప్పితో విలవిల్లాడాడు. ఆ తర్వాత చేసిన స్కాన్‌లో గాయం అయినట్టు తేలింది. అతనికి రెండు వారాల రెస్ట్ ఇవ్వాలని డాక్టర్లు సూచించారు". అని న్యూజిలాండ్ క్రికెట్ ఒక ప్రకటనలో తెలిపింది. "బెన్ పట్ల గాయం బాధిస్తుంది. చివరి నిమిషంలో ప్రధాన ఈవెంట్ నుండి దూరం కావడం ఎప్పుడూ బాధను కలిగిస్తుంది. ఎందుకంటే ఇది అతనికి మొదటి ప్రధాన ఐసీసీ టోర్నీ". అని ప్రధాన కోచ్ గ్యారీ స్టీడ్ అన్నారు. సియర్స్ వన్డే ట్రై-సిరీస్ లో ఒక మ్యాచ్ ఆడాడు. నేడు పాకిస్థాన్ తో జరగబోయే ఫైనల్ కు దూరం కానున్నాడు. ఫిబ్రవరి 19న పాకిస్థాన్‌తో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ తలపడుతుంది. కరాచీ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇదే గ్రూప్ లో భారత్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. ఈ మెగా టోర్నీకి ఈ మెగా టోర్నీకి న్యూజిలాండ్ పేస్ బౌలింగ్ నే నమ్ముకుంది. ఆసియాలో జరగనున్న ఈ టోర్నీలో ఏకంగా ఐదుగురు ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేసింది. నాథన్ స్మిత్ , మాట్ హెన్రీయర్స్, లాక్ హెన్రీయర్స్, లాక్ ఓ రూర్కే,జాకబ్ డఫీ లాంటి పేస్ దళంతో బరిలోకి దిగుతుంది. వీరికి ఆల్ రౌండర్లు కెప్టెన్ సాంట్నర్ తో పాటు మైఖేల్ బ్రేస్‌వెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర బంతితో రాణించేందుకు సిద్ధంగా ఉన్నారు.

**న్యూజిలాండ్ జట్టు:**
మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, విల్ ఓ'రూర్క్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, జాకబ్ డఫీ, నాథన్ స్మిత్, కేన్ విలియంసన్, విల్ యంగ్

# కింగ్ డమ్ భాగ్యంకి బంపరాఫరే..!

**సన్నీ లియోన్ ట్రెండింగ్ క్లిక్‌ల అందం**



**కంగనా శర్మ ఇన్‌స్టాగ్రామ్ గ్లో-అప్: విజువల్ స్టైల్ అటెయిర్**





టాలీవుడ్ లో హీరోయిన్స్ కొరత ఏంటన్నది అందరికీ తెలిసిందే. ఒకటి రెండు హిట్లు పడితే చాలు వరుస ఛాన్సులు వస్తాయి. ఐతే ఒక్క ఫ్లాప్ పడితే మాత్రం మళ్లీ ఛాన్స్ లు రావాలంటే చాలా కష్టం. ఐతే ఇప్పుడు ఆ సీన్ మారింది. ఫ్లాపులు వచ్చినా కూడా కొందరికి అవకాశాలు వస్తున్నాయి. ఆ లిస్ట్ లో మొదటి వరుసలో ఉంది ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బోర్స్. బాలీవుడ్ లో సినిమా చేసి ఆ క్రేజ్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చింది అమ్మడు. మాస్ మహరాజ్ రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్ లో వచ్చిన మిస్టర్ బచ్చన్ తో పరిచయమైంది భాగ్య శ్రీ. ఆ సినిమా రిజల్ట్ తేడా కొట్టినా అమ్మడికి తెలుగు ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు.

స్టార్ హీరోయిన్ మెటీరియల్ అనిపించిన భాగ్య శ్రీ నెక్స్ట్ రాబోయే సినిమాలతో అదరగొట్టబోతుంది. ప్రస్తుతం అమ్మడు విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమాలో నటిస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ రీసెంట్ గా రిలీజ్ కాగా దానికి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. విజయ్ దేవరకొండ కూడా చాలా కసితో ఈ సినిమా చేసినట్టు అర్ధమవుతుంది.

అలాంటి సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. కింగ్ డమ్ ఛాన్స్ అమ్మడికి నిజంగానే లక్కీ అని చెప్పొచ్చు.గౌతం తిన్ననూరి సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు వెయిట్ ఎక్కువ ఉంటుంది. మళ్లీ రావా సినిమా లవ్ స్టోరీ అందులో ఆకాంక్ష సింగ్ కి మంచి రోల్ ఇచ్చాడు. జెర్సీలో కూడా అంతే.. ఇప్పుడు కింగ్ డమ్ విజయ్ దేవరకొండ కథ అయినా అందులో తప్పకుండా భాగ్య శ్రీకి మంచి ప్రాముఖ్యత ఉన్న రోల్ ఉంటుందని అంటున్నారు. పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్స్ అంటే కేవలం సాంగ్స్ కోసమే అన్నట్టు కాకుండా కథలో భాగం అయ్యేలా ఉండాల్సి ఉంటుంది.కింగ్ డమ్ లో భాగ్య శ్రీ రోల్ ఎలా ఉంటుంది. ఈ సినిమా ఆమె కెరీర్ కు ఎలా హెల్ప్ అవుతుంది అన్నది చూడాలి. ఇక ఈ సినిమాతో పాటుగా దుల్కర్ సల్మాన్ కాంతతో పాటుగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ సినిమాలో కూడా అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలు అన్నీ వర్క్ అవుట్ అయితే మాత్రం భాగ్య శ్రీ టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com